మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 05.08.2026 | సంపుటి : 01 | సంచిక : 214 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 05.08.2026 | Volume : 01 | Issue :214 | Pages : 12 | Cost : 2/- |







## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు పరిష్కారం: పవన్ కల్యాణ్**

**జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు**

**తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం**

**నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్**

**అమరావతి,ఆగస్టు 4 :** జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు **మిగతా 2లో...**

# పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

## - పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా

## - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు 4 :** పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. నియమ, నిబంధనలనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీని ఆదేశించారు. కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి **మిగతా 2లో...**



## ట్రంప్ తాజా సుంకాలు చట్టవిరుద్ధం

### కోర్టులో వ్యాజ్యం వేసిన అమెరికా రాష్ట్రాలు



**వాషింగ్టన్,ఆగస్టు 4 :** భారత్ సహా 60 వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై 10 నుంచి 12.5 శాతం వరకూ కొత్తగా సుంకాలు విధించాలని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అమెరికాలోని ఇరవై ఐదు రాష్ట్రాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ సుంకాలు అక్రమమైనవని, ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసిన దిగుమతి పన్నుల స్థానంలో ట్రంప్ ప్రభుత్వం వీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేసిందని ఆరోపించాయి. సుంకాల విధింపును కొట్టివేయాలని, వాటిని చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించి ఇప్పటికే వసూలు చేసిన సొమ్మును తిరిగి వాపసు చేసేలా చూడాలని యూఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌లో దాఖలు చేసిన వ్యాజ్యంలో ఆ రాష్ట్రాలు అభ్యర్థించాయి. 59 రాష్ట్రాలు, యూరోపియన్ యూనియన్‌పై గత నెలలో విధించిన సుంకాలు అమెరికా దిగుమతు లలో 99.4 శాతం వాటాను కలిగి ఉన్నాయని రాష్ట్రాలు వాదించాయి. కార్మికులతో బలవంతంగా పనులు చేయించి తయారు చేసిన వస్తువుల దిగుమతులను ఆపాలని కోరినప్పటికీ ఆయా దేశాలు పట్టించుకోలేదని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. 'సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలిన తర్వాత **మిగతా 2లో...**

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

### - మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

**హైదరాబాద్,ఆగస్టు 4 :** బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్య లు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని **మిగతా 2లో...**






## పోటెత్తుతున్న వరద..

**వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్**

**ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద**

**నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు**

## గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

**15 ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువ ప్రమాదం**

**జ్వరం తర్వాత మెదడుపై దాడి చేసే అవకాశం**

**టీకా, ప్రత్యేక మందు ప్రస్తుతం లేవు**

**లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి**

**కీటకాల నుంచి రక్షణే ప్రధాన నివారణ**




## పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు

కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు

కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం

ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 4 :**
ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్-ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. **మిగతా 2లో...**

## జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

### పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!

ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు

రెండేళ్లు దాటితే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం

దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు

గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఆగస్టు 4 :**
దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. **మిగతా 2లో...**

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు 4 :** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ్గ÷బైర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. **మిగతా 2లో...**






# తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

మొదటిపేజీ తరువాయి

మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు.

తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు



మొదటిపేజీ తరువాయి

అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వివి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తుతున్న వరద..

**హైదరాబాద్,ఆగస్టు 4 :**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు.ఎగువ కర్ణాటక ప్రాజెక్టులు: ఆలమట్టి డ్యామ్‌లోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువకు 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,28,954 క్యూసెక్కులు వస్తుండగా, 1,40,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జూరాల ... తుంగభద్ర: నారాయణపూర్ నుంచి వస్తున్న నీటికి భీమా నది వరద జలాలు తోడవడంతో జూరాలకు ఏకంగా 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. వచ్చిన వరదను దృష్టిలో ఉంచుకొని జూరాల నుంచి 2,21,765 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్‌లోకి 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో 28.91 టీఎంసీల నీటినిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6,958 క్యూసెక్కులు చేరుతుండగా, 6,499 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

# ట్రంప్ తాజా సుంకాలు చట్టవిరుద్ధం

**మొదటిపేజీ తరువాయి**
ట్రంప్ ప్రభుత్వం కుటుంబాలు, వ్యాపారాలపై కొత్త టారిఫ్‌లతో భారం మోపాలని మరోసారి ప్రయత్నిస్తోంది' అని న్యూయార్క్ అటార్నీ జనరల్ లెతితియా జేమ్స్ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం తన చర్యను ఏ విధంగా సమర్థించుకుంటున్నప్పటికీ తాను కోరుకున్న దేశాలపై అధిక సుంకాలు విధించేందుకు దేశాధ్యక్షుడికి అధికారం లేదని అమెరికా చట్టం, రాజ్యాంగం స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో వ్యాజ్యం వేసిన రాష్ట్రాలలో న్యూయార్క్, కాలిఫోర్నియా, ఇల్లినాయిస్, మాసాచూసెట్స్, వాషింగ్టన్, విల్కాన్సిన్ సహా 18 రాష్ట్రాలు, కెంటుకీ, పెన్సిల్వేనియా గవర్నర్లు ఉన్నారు. విముక్తి దినోత్సవం సందర్భంగా ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా న్యాయస్థానం గతంలో తీర్పు ఇవ్వడంతో 1974వ సంవత్సరపు వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద కొత్తగా ముందుకు తెచ్చిన టారిఫ్‌లు గత నెల నుంచే అమలులోకి వచ్చాయి. ఈ కొత్త సుంకాల కారణంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, జపాన్, నార్వే, తైవాన్, చైనాలపై బాగా ప్రభావం పడుతుంది. కాగా ట్రంప్ తన కార్యనిర్వాహక అధికారాన్ని అతిక్రమించారంటూ రెండు చిన్న వ్యాపార సంస్థల తరఫున లిబర్టీ జస్టిస్ సెంటర్ కూడా విడిగా వ్యాజ్యాన్ని వేసింది. బలవంతంగా పనులు చేయిస్తున్నారన్న పేరుతో ప్రభుత్వం సుంకాలను భారీగా పెంచిందని, ఇది వినియోగదారులపై అధిక ఆర్థిక భారాన్ని మోపిందని న్యూయార్క్ గవర్నర్ కాథీ హోచల్ విమర్శించారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**మొదటిపేజీ తరువాయి**
పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.
తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

# గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

**గుజరాత్,ఆగస్టు 4 :**
గుజరాత్‌లో చండీపుర వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటివరకు 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. సాధారణ జ్వరంలా మొదలయ్యే ఈ ఇన్‌ఫెక్షన్ కొన్ని గంటల్లోనే మెదడుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అసలు చండీపుర వైరస్ అంటే ఏంటి? ఇది ఎలా వ్యాపిస్తుంది? లక్షణాలు ఏంటి? చికిత్స ఉందా? తెలుసుకుందాం..



### ఏంటీ వైరస్?

రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ చండీపుర వైరస్ (సీహెచ్‌పీవీ). దీన్ని తొలిసారి 1965లో భారత్‌లో గుర్తించారు. వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే శాండ్‌ఫ్లై (ఇసుక ఈగ) వల్ల ఇది వ్యాపిస్తుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకినట్లు ఇప్పటివరకు ఆధారాలు లేవు.

### ఎవరికి ఎక్కువ ప్రమాదం?

ఈ వైరస్ ఎక్కువగా 15 ఏళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, శాండ్‌ఫ్లైలు ఎక్కువగా ఉండే చోట్ల ప్రమాదం అధికంగా ఉంటుంది. వర్షాకాలంలో ఈగల సంఖ్య పెరగడంతో వైరస్ వ్యాప్తి కూడా ఎక్కువగా కనిపిస్తుంది.

### మొదట కనిపించే లక్షణాలు ఏవి?

ప్రారంభంలో ఈ వైరస్‌ను గుర్తించడం కాస్త కష్టం. ఎందుకంటే మొదట సాధారణ వైరల్ జ్వరంలాగే కనిపిస్తుంది. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, ఫ్లూ లక్షణాలు ఉంటాయి. ఈ దశలో చాలామంది సాధారణ జ్వరంగా భావించే అవకాశం ఉంటుంది.

### ఎందుకు ప్రమాదకరం?

కొంతమంది చిన్నారుల్లో వైరస్ చాలా వేగంగా మెదడుపై దాడి చేస్తుంది. దీంతో మెదడు వాపు (ఎన్‌సెఫలైటిస్) వస్తుంది. ఆ తర్వాత పరిస్థితి గంటల వ్యవధిలోనే విషమించవచ్చు.

### తీవ్రమైన లక్షణాలు ఇవీ..

మూర్ఛ, స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని కేసుల్లో ఆసుపత్రిలో చేరిన 48 నుంచి 72 గంటల్లోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

### చికిత్స ఉందా?

ప్రస్తుతం చండీపుర వైరస్‌కు ప్రత్యేకంగా పనిచేసే మందు లేదు. టీకా కూడా అందుబాటులో లేదు. రోగికి కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందిస్తారు. శ్వాస, రక్తపోటు వంటి కీలక అవయవాల పనితీరును నిలకడగా ఉంచే ప్రయత్నం చేస్తారు. అందుకే లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం కీలకం.

### ఎలా జాగ్రత్త పడాలి?

చండీపుర వైరస్‌కు ప్రత్యేక టీకా లేకపోవడంతో నివారణే ఉత్తమ మార్గం. శాండ్‌ఫ్లై కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పూర్తి చేతులు కవర్ అయ్యేలా దుస్తులు వేయాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కీటకనాశక ద్రావణాలు, దోమతెరలు ఉపయోగించాలి. జ్వరం, వాంతులు, మూర్ఛలు కనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

### ఎందుకు అప్రమత్తంగా ఉండాలి?

చండీపుర వైరస్ చాలా అరుదుగా కనిపించినా, ఒకసారి సోకితే వేగంగా తీవ్ర స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. అందుకే పిల్లల్లో సాధారణ జ్వరంతో పాటు నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

**మొదటిపేజీ తరువాయి**
లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

# పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

**మొదటిపేజీ తరువాయి**
3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు
హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ-ఈం÷ు ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

**మొదటిపేజీ తరువాయి**
సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-÷బైర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ పక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-÷బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

**మొదటిపేజీ తరువాయి**
గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తాళ్ళపల్లి గ్రామం లో తల్లిపాల వారోత్సవాలు

- సర్పంచ్ సింగిరెడ్డి రచన ఆధ్వర్యంలో కార్యక్రమం



**ప్రజావాణి / తాళ్లపల్లి:** తాళ్లపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను సర్పంచ్ సింగిరెడ్డి రచన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అందించే పోషక విలువలు, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. సమావేశంలో తల్లులు, గర్భిణులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తల్లిపాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సర్పంచ్ సింగిరెడ్డి రచన తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించి, అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం





**ప్రజావాణి 4ఆగష్టు 2026** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వసాల శ్రీనివాస్ ను మంగళవారం కమ్యూనిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్నికైన కమలాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా నియమించినందుకు తన పైన నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వాసాల శ్రీనివాస్ స్పష్టం చేశారు ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మటం కుమారస్వామి యుగేందర్ సురేందర్ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడికౌడిపల్లి మండల్ రోడ్ ప్రమాదాలకు నిలయాలుగా మారాయి



**చిలిపిచెడ్.ఆగస్టు 04 ప్రజావాణీ** చిలిపిచెడ్ మండలం శిలంపల్లి గ్రామం రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. కొద్దిపాటి వర్షం వచ్చినా రోడ్డుపై నీరు నిలిచి కుంటను తల పిస్తోంది. గ్రామాల ప్రజలు నిత్యం ఈరోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటారు. రోజూ ఉమ్మడి మండల్ కు వందల సంఖ్యలో, ఆటోలు, ద్విచక్రవాహనాలు ఈరోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటాయి. 3సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్ రోడ్డు మంజూరు కావ డంతో అందరూ ఈరోడ్డుకు మహర్ధశ పట్టిందనుకున్నారు. కానీ ప్రస్తుతం ఈరోడ్డు పరిస్థితి అనుకున్న దొక్కటి అయ్యింది ఇంకొక్కటి అన్నట్లుగా ఉంది. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ సగంలోనే పనులు ఆపివేయడంతో రోడు ?దపరిస్థితి అయోమయంలో పడిపోయింది ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ప్రజాప్రతినిధులు స్పందించి గుంతలు పూడ్చి ప్రయాణికులకు ఈబందులులేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నీటిని ఒడిసిపడుదాం.! భూగర్భ జలాలను సంరక్షిద్దాం..

- ప్రత్యేక గ్రామసభలో సర్పంచి యాకాంతంగా గౌడ్



**ప్రజావాణి,నెల్లికుదురు:** నీరు వృధా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను సంరక్షించడం మనందరి బాధ్యతని సర్పంచి చిర్ర యాకాంతం గౌడ్ గ్రామస్తులకు సూచించారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లిలో సర్పంచి యాకాంతం గౌడ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి రైతు తమ వ్యవసాయ క్షేత్రాలలో పంట గుంత, ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకొని వర్షపు జలంతో పాటు అవసరాలకు వినియోగించే నీరును గుంతలలో ఒడిసి పట్టేలా చర్యలు చేపట్టాలన్నారు .దీంతో భూగర్భ జలాలు పెరిగి పంటలకు,మానవ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.గ్రామంలోని బాలికలు,మహిళల రక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించార. ఈ మేరకు ప్రతి కుటుంబం ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు. ఆకతాయిలపై ఓకన్నేసి ఉంచాలన్నారు. అనంతరం క్రిమి కీటకాలను సంహరించడానికి, నీటిని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు గ్రామస్తులకు సర్పంచ్ యాకాంతం గౌడ్ బ్లీచింగ్ పౌడర్ పాకెట్లను అందజేసి పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి ఉపసర్పంచ్ పిట్టల ఉప్పలయ్య వార్డు సభ్యులు పిడుగు అనంత, బొల్లు మురళి అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల ప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుసంగి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు



**టేక్మాల్ ఆగస్టు 4: మన ప్రజావాణి** టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం కుసంగి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు బోనాలు శివసత్తుల ఆటలతో డీజే సప్పులతో యువకుల డ్యాన్సులతో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు నిర్వహించారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, గ్రామ పెద్దలు మొగుల్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుంట సంగయ్య, ఉపాధ్యక్షులు కుంట వెంకయ్య, కార్యదర్శి తలారి అడివయ్యా, ఎనగండ్ల మొగులయ్యా, కుంట రవి,పెరట్ల లడ్డు,పిట్ల వెంకటేశం,కుంట దుర్గయ్యా, పిట్ల యాదయ్యా, మరాటి మచ్చేందర్, తలారి మైపాల్, పోల్కం శ్రీనివాస్, మరాఠీ సాయులు, కుంట శ్రీశైలం,కుంట రాములు, పాల్కం రాజు, నాదుల పురం బాగయ్యా, భూషణం,సంఘ సభ్యులు మరియు మహిళలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 14 వరకు జరిగే పాదయాత్రలు జయప్రదం చేయండి

- దేశవ్యాప్త ఉప ఎన్నికల ఫలితాలు బిజెపికి చెంపపెట్టు లాంటివి
- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**నేరేడుచర్ల,ప్రజావాణి ఆగష్టు 04.** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రల ను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పాదయాత్రల వాల్ పోస్టర్ ను సిపిఐ శ్రేణులతో కలిసి విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... తాము అధికారంలోకి రాగానే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిన బిజెపి ప్రభుత్వానికి యువత తగు రీతిలో బుద్ధి చెప్పాలని ,, తాము అధికారంలోకి వస్తే విదేశీ బ్యాంకులో ఉన్న నల్లధనం వెలికి తెచ్చి ప్రతి అకౌంటులో 15 లక్షల రూపాయలు వేస్తామని ప్రజలను మోసం చేశారని, అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యజీవితావసర ధరలను తక్షణమే అరికట్టాలని, దేశ ప్రజలందరికీ ఉచితంగా విద్య, వైద్యం,న్యాయం అందించాలని రైతులు ఆరుగాలం పండించిన పంటలకు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పరిరక్షించి నాలుగు కోడ్ లను ఎత్తివేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని అన్నిటికన్నా ముఖ్యంగా ఎన్నికల్లో ఈవీఎంలను ఎత్తివేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అప్పుడు ప్రజలకు బిజెపిపై నమ్మకం పెరుగుతుందని ఈవీఎంల ట్యాంపరింగ్ ద్వారా అధికారంలోకి వస్తున్న బిజెపి అసలు స్వరూపం బయటపడాలంటే బ్యాలెట్ పేపర్ పద్ధతులు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు గోడపత్రిక విడుదల చేసిన వారిలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా లక్ష్మి ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ సిపిఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు పరికె భరత్ పట్టణ అధ్యక్షుడు వాడాల భాస్కర్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస గౌడ్ దోమకొండ మనోజ్ బండి శ్రీనివాస్ సిద్ధపంగ నరేష్ పాల్గొన్నారు.

# తాటి చెట్టు ప్రమాద బాధితులను పరామర్శించిన

- మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్



ఇటీవల తాటి చెట్టుపై నుంచి కిందపడటంతో తీవ్ర గాయాలపాలై

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 4:** తాటి చెట్టుపై పనిచేస్తూ ప్రమాదాలకు గురైన ఇద్దరు గౌడ కుల వృత్తిదారులను కల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ పరామర్శించారు. పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామానికి చెందిన బాలసాని సమ్మయ్య గౌడ్ తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలు విరిగి ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి రాములు గౌడ్ కోలుకోలేని స్థితిలో చికిత్స పొందుతున్నారు. వీరిని సారయ్య గౌడ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణారావు సహకారంతో బాధితులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని విధాలైన సహాయం, న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గౌడ సంఘాల నాయకులు పడాల కొమురయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, కాచాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు రాజేశం గౌడ్, అంజయ్య గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...

- సంబంధిత అధికారు లకు సూచించిన జిల్లా కలెక్టర్.





**ఆగస్టు 04 యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లి , బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళ వారం రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం 3 ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నారులు , గర్భిణీ స్త్రీలు , బాలింతల వివరాల సంఖ్య ఎంత అని , వారందరూ ప్రతి రోజూ కేంద్రానికి హాజర వుతున్నారా..లేదా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరును ఏ విధంగా నమోదు చేస్తున్నారని , అటెండెన్స్ నిర్వహణను పరిశీలించారు. చిన్నారులకు ప్రతి రోజూ ఏ విధమైన పోషకాహారం ఇస్తున్నారని , చదువు , ఆటల ఏ విధంగా నేర్పిస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. చిన్నారుల తల్లి దండ్రులతో క్రమం తప్ప కుండా సమావేశాలు నిర్వహిస్తున్నారా..లేదా అని ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు రంగులు,బొమ్మలు చూపించి వాటి పేర్లు చెప్పించాలని ప్రోత్సహిస్తూ వారి అభ్యాస స్థాయిని పరి శీలించారు. గర్భిణీ స్త్రీలు , బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని , పాలు , గుడ్లు , పప్పులు తదితర పోషకాహార పదార్థాలు తగి నంతగా సరఫరా అవుతున్నాయా..అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత శాతం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని , గర్భిణీ స్త్రీ ని కలెక్టర్ తెలుసు కున్నారు. స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని , మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని,జిల్లా జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు , వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని , ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలుగా వారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కు సంబంధించిన అన్ని ఫారాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి సేక రించాలని సూచించారు. ఇంకా మిగిలి ఉన్న వారి నుండి కూడా ఫారాలు సేకరించి , పూర్తిగా పరి శీలించి ఎలాంటి పొర పాట్లు లేకుండా సరిచూసి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మూలవాగు ప్రాజెక్టు కట్టకు మళ్ళీ పొంచి ఉన్న ప్రమాదం

- ఎడమ కాలువ వద్ద మళ్ళీ పెద్ద బుంగ
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు, రైతుల ఆగ్రహం



**కొనరావుపేట :- ప్రజావాణి (ఆగస్టు 04)రాజన్న సిరిసిల్ల జిల్లా::**// కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు ఎడమ కాలువ కట్టకు మళ్ళీ ప్రమాదం పొంచి ఉంది. కట్ట వద్ద మళ్ళీ పెద్ద బుంగ పడటంతో స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గత వారం రోజుల క్రితమే ఎడమ కాలువ తూము వద్ద అనుకోకుండా బుంగ పడటంతో నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బందితో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. అయితే మరమ్మతుల అనంతరం కట్ట పరిస్థితి ఎలా ఉంది, నీటిమట్టం పెరిగితే ఆ పనులు తట్టుకుంటాయా లేదా, చుట్టుపక్కల మట్టి లూజుగా ఉందా అనే విషయాలను అధికారులు కనీసం పరిశీలించకపోవడం గమనార్హం. మండలంలో సుమారు 3,000 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పట్ల అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక నాయకులు ప్రమాద స్థలానికి చేరుకుని, కట్ట పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులు మరియు జిల్లా కలెక్టర్‌కు తక్షణమే సమాచారం అందించారు. సుమారు 50 ఏళ్ల చరిత్ర కలిగిన నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని, అలాంటి కీలక ప్రాజెక్టు పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల అలసత్వం వల్ల ప్రాజెక్టు కట్ట తెగే ప్రమాదం ఉందని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత ప్రతిపాదికన మరమ్మతు చర్యలు చేపట్టాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నియామకం



**కొనరావుపేట:- ప్రజావాణి (ఆగస్టు 04):** కోదరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ పర్యవేక్షణలో,అధ్యక్షులుగా బొల్లె ప్రకాష్, ఉపాధ్యక్షులు తోటకర్ల శాంతికుమార్ బొల్లె మార్క్, కార్యదర్శి బోల్లె ఇసాక్ సంయుక్త కార్యదర్శి గా తైదుల రాజయ్య, శ్రీనివాస్ , సభ్యులుగా తాటాకర్ల చంద్రమౌళి , స్వామి, చంద్రయ్య లను నియమించరు,ఈ సందర్భంగా మండల బాధ్యులు యెలగందుల బిక్షపతి,కొమ్ము రాజశేఖర్ మాదిగ, మాట్లాడుతూ,ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలనే మనం అత్యంత పేదలుగా మిగిలిపోయామని, వేల సంవత్సరాల నుంచి అనుచివేతకు గురిచేసిన కుల వ్యవస్థను కూకటివేలతో కూల్చివేయాలని అన్నారు. దోపిడి వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం గౌతమ బుద్ధుడు నుండి సంత్ రవిదాసుల ఆశయాల సిద్ధికై వారి అడుగుజాడల్లో తమ జీవితాలను వెచ్చించిన పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్, కాన్షిరామ్ ల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు ముందుకు సాగాలని అన్నారు. మాదిగలే కాకుండా పేదరికంలో ఉన్న అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు మనమే ఉద్యమించాలని, రాజకీయ చైతన్యాన్ని, స్పృహను విడువకుండా కలిసొచ్చే సామాజిక శక్తులను కలుపుకొని పీడిత వర్గాల విముక్తి కోసం కొత్త పందాలో ముందుకు సాగాలని, బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో కోనరావుపేట మండలం కేంద్రంలో ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన తరానికి తల్లిపాలే తొలి అడుగు

- కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం..
- వేములవాడ 17వ వార్డులో తల్లిపా ల వారోత్సవాలు..



**ప్రజావాణి వేములవాడ టౌన్ 4 జులై 2026**వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మంగళవారం జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం అవసరం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు గర్భధారణ కాలంలో తప్పనిసరిగా పోషక విలువలు అధికంగా ఉండే సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదల కూడా మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ప్రసవం అనంతరం తల్లిపాలు శిశువుకు తొలి రోగనిరోధక శక్తిని అందించే అమూల్యమైన ఆహారమని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత వైద్యుల సూచనల మేరకు అదనపు పోషకాహారాన్ని ప్రారంభించాలని వివరించారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే సమతుల్య పోషకాహారం, పరిశుభ్రత, సమయానికి టీకాలు తప్పనిసరి అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పోషకాహారం, ఇతర పోషకాహార పదార్థాలను అందిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లి--శిశు సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం తీసుకోవాల్సిన విధానం, రక్తహీనత నివారణ, పరిశుభ్రత, శిశువుకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణ అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ అంజమ్మ,అంగన్‌వాడీ టీచర్లు, మిరియాల శోభ, అంగన్వాడి ఆయా విజయ, గర్భిణీ స్త్రీలు సితార, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ ఫర్టిలైజర్ షాపులో అకస్మిక తనిఖీ



**ప్రజావాణి 4 ఆగష్టు 2026** కమలాపురం మండల్ కేంద్రంలోని రైతు డిపోలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర మండల అధికారి వేణు ఆకస్మిక తనిఖీ చేశారు రిజిస్టర్ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని పరిశీలించారు అధిక ధరలకు ఎరువులను అమ్మ వద్దని సూచించారు తప్పనిసరిగా స్టాక్ బోర్డు ధరలను వివరాలను బోర్డుపై తెలపాలన్నారు అధిక ధరలకు ఎరువులు అమ్మి రిజిస్టర్ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రైతులు ఏ సమస్యలు ఉన్న ఫిర్యాదు చేయాలని అన్నారు

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వెంకటాయపాలెం పంచాయతీ లో డోర్ టు డోర్ కార్యక్రమం



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 4.** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పిలుపుమేరకు మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఆదేశాల అనుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామపంచాయతీ నరసింగపేటలో ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమాలు వారికి వివరిస్తూ విజినరీ నాయకుడు విజన్ ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేస్తూ ఈరోజు తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి మై టిడిపి యాప్ లో ఈ యొక్క కార్యక్రమాలను అప్లోడ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మండల ప్రధాన కార్యదర్శి పోడియంఅప్పారావు కో క్లస్టర్ షేక్ రసూల్ మండల కమిటీ జనరల్ సెక్రటరీ మడకం చిన్ని ఎస్సీ సెల్ అధ్యక్షులు బర్ల నాగరాజు ఎస్టీ సెల్ కార్యదర్శి శీలం వెంకటేశ్వర్లు పోచవరం మాజీ సర్పంచ్ సేలం నాగేశ్వరరావు బిసి సెల్ అధ్యక్షులు ముప్పెన బోయిన నాగరాజు మరియు బూతు ఇంచార్జ్ అరవ మహేష్ తెలుగు యువత వెల్లంకి వెంకన్న పరిటాల భవాని ఆకుల ఉమామహేశ్వరరావు ఆకుల బాబురావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల్లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై చైతన్యం పెంచాలి

- రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**ప్రజావాణి వేములవాడ టౌన్ 4 ఆగస్టు 2026** గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. అధికారులకు సూచించారు మంగళవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని,అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, PDS బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు,యువతకి గంజాయి వలన కలుగు అనర్థాలపై,సైబర్ నేరాలపై ,రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్.ఐ మోతిలాల్, సిబ్బంది ఉన్నారు.

# మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి:

- డీఆర్‌డీఓకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



**తంగళ్లపల్లి ప్రజావాణి, ఆగస్టు 04** ఉపాధి హామీ పథకం కింద గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మే, జూన్, జూలై నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కుందూరు లక్ష్మీనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు ( ఏపీవో , ఈసీ ,టీ ఏ , సి ఓ ) చేపట్టిన పెన్‌డౌన్/షట్‌డౌన్ కార్యక్రమంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, తాము గ్రామ స్థాయిలో నిరంతరం విధులు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అందువల్ల తమకు రావాల్సిన మూడు నెలల వేతనాలను ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేదూరి మధు, ఉపాధ్యక్షులు లకావత్ మున్నా నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి పసుల శేఖర్, మండలాల అధ్యక్షులు కొమ్మేట దేవయ్య, వెంకట్, మరాఠీ రవి, కనకరాజు, శ్రీనివాస్, శ్రవణ్, ఎల్లం అనిల్ కుమార్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల వైఖరికి నిరసనగా ఆదివాసీల ఆందోళన



**జైపూర్ ,ఆగస్టు 4,ప్రజావాణి:**అటవీ శాఖ అధికారుల వేధింపులు, దాష్టీకాలకు నిరసనగా జైపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద “ఆదివాసి నాయక్‌పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ” ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాకు కమిటీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి భీమిని సంజీవ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న మాట్లాడుతూ, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలపై అక్రమంగా తప్పుడు కేసులు బనాయిస్తున్నాయని మండిపడ్డారు.మంచిర్యాల జిల్లాలోని అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇందులో భాగంగానే చీఫ్ కన్జర్వేటర్ శాంత్‌రామ్ (ఐఎఫ్ఎస్)నాయకత్వంలో మందమర్రి డివిజన్ పరిధిలోని అటవీ అధికారులు గిరిజనులపై దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. ఇటీవల ఇందన్ పల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన యువకులు, మహిళలపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ , ఆయన సిబ్బంది దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గిరిజనులపై దాడికి పాల్పడిన ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ , అటవీ సిబ్బందిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ,దాడికి బాధ్యులైన అధికారులను ఉద్యోగాల నుండి తక్షణమే తొలగించాలనీ,అటవీ అధికారుల అక్రమాలకు సహకరిస్తున్న వర్కింగ్ చీఫ్ కన్జర్వేటర్ శాంత్‌రామ్ (ఐఎఫ్ఎస్) ను రాష్ట్రం నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ఖానాపూర్ శాసనసభ్యులు, ఆదివాసీ ఉద్యమకారుడు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అలాగే, ఆగస్టు 9న వచ్చే “ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని” నిరసనగా బ్లాక్ డే గా పాటిస్తున్నట్లు కమిటీ ప్రకటించింది.

# కొద్దిపాటి వర్షానికే జలమయం అవుతున్న 9వ వార్డు

- సమస్య పరిష్కరించాలని తంగళ్లపల్లి ప్రజల విజ్ఞప్తి



**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 04** గ్రామపంచాయతీ పాలకవర్గం మారినప్పటికీ గ్రామంలోని సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని తంగళ్లపల్లి గ్రామ 9వ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.9వ వార్డులో కొద్దిపాటి వర్షం కురిసినా ప్రధాన రహదారి పూర్తిగా జలమయం అవుతుండటంతో పాటు వరద నీరు ఇళ్లలోకి చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వాపోయారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుండటంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుడు, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, వర్షపు నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని 9వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలే చిన్నారులకు శ్రీరామరక్ష

- టేకుమట్ల అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా వారోత్సవాలు
- చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం



**జైపూర్, ఆగస్టు 4, ప్రజావాణి:**నవజాత శిశువులకు తల్లిపాలు అమృతంతో సమానమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలే శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాయత్రి పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1-7) ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాయత్రి మాట్లాడుతూ.. పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, పోషకాహార లోపం తలెత్తకుండా బాలింతలు, గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ బి. వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి. వరలక్ష్మి, పి. సునీత, జె. శ్రీవాణి, జె. యమున, సహాయకురాలు పి. నీల మరియు స్థానిక బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

# చేనేత చైతన్య మహా సభను విజయవంతం చేయండి...

- యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట బాలరాజు నేత.




**ఆగస్టు 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల ఏడవ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు అనగా 5 బుధవారం రోజున చేనేత చైతన్య మహాసభ కార్య క్రమం నిర్వహించబడును. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షతన నిర్వహించబడును. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలలో ప్రజలచే రాష్ట్ర ప్రతినిధులుగా ఎన్నుకో బడిన ప్రతినిధులను అతిరథ మహారథుల నడుమ ఘనంగా సన్మానించుకోవడం జరుగుతున్నది. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుండి ప్రతి పద్మశాలి ప్రతి ప్రతిభాశాలి ఈ మహాసభకు హాజరుకావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట బాలరాజు నేత తెలిపారు.

# విద్యుత్ ఉన్నత అధికారిని కలిసిన ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సాయిబాబా నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ అంశంపై విద్యుత్ శాఖ అధికారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ప్రతిపాదించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుపై స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆందోళన నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హబ్సిగూడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ ఇంజి. పి. వెంకన్న ని వారి కార్యాలయంలో మంగళవారం నాడు ఉప్పల్ లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నివాసాల మధ్య విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల వైబ్రేషన్, శబ్ద కాలుష్యం తదితర సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అభ్యంతరాలను గౌరవించి, సాయిబాబా నగర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని లేదా



జనావాసాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని కోరారు.ప్రజల భద్రత, ఆరోగ్యం, ప్రశాంత జీవనమే తమకు ముఖ్యమని, స్థానికుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇంజి. పి. వెంకన్న ఎమ్మెల్యే వినతిని స్వీకరించి, ప్రజల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడో వర్ధంతి సభను విజయవంతం చేయాలి

● లైబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్



**ఆగస్టు 6న హైదరాబాద్** రవీంద్రభారతిలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ – పెద్దపల్లిలో కరపత్రం ఆవిష్కరణ ప్రజాకవి, విప్లవ గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు దళిత లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద వర్ధంతి సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. గద్దర్ ఆశయాలు, ప్రజా ఉద్యమాలకు ఆయన అందించిన సేవలు, సాహిత్య వారసత్వంపై ప్రముఖులు సభలో ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. గద్దర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా చైతన్య మార్గాన్ని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు, మేధావులు, గద్దర్ అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకుడు ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు శ్రీపతి రాజగోపాల్, గూళ్ల రాజు, కె. రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఉపాధ్యాయుల అంకిత భావానికి పట్టం

● వంగ మహేందర్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి

● ప్రధానోపాధ్యాయుడు రామస్వామి గౌడ్‌కు సన్మానం

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 4:**నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా ఈ అరుదైన గౌరవం పాఠశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. విద్యతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ, విలువల బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే నంగునూరు పాఠశాలకు ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. ఈ పురస్కారం జిల్లాలోని ఇతర పాఠశాలలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, ఈ అవార్డు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు అందరి సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలతో పాటు పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, పీఆర్టీయూ టీఎస్ నాయకులు,పాఠశాల సిబ్బంది పాల్గొని ప్రధానోపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు జాతీయ స్థాయిలో లభించిన ఈ పురస్కారం నంగునూరు మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఆర్ టి యు నంగునూరు శాఖ అధ్యక్షులు శ్రీ ఎర్ర పార్థసారథి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర పార్థసారథి, రామస్వామి, ఒగులం రాజిరెడ్డి, భూపతి రెడ్డి, నరేశ్, కొత్తపల్లి రవి, జైపాల్ యాదవ్, సింగాబట్టు, రామరాజు, కోరే రాములు,మహేందర్ రెడ్డి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న యాదాద్రి జిల్లాలో సీఎం పర్యటన...

● యాదగిరిగుట్ట ఆలయ తొలి ట్రస్ట్ బోర్డ్ సమావేశం.

● ఆలయ అభివృద్ధిపై దిశా నిర్దేశం చేసే అవకాశం.

● వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు.

● పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**ఆగస్టు 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 13 గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్నారు. తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర పర్యటనతో పాటు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు , ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాలు సీఎం నిర్వ హించనున్నారు. శంకు స్థాపనలు చేసేందుకు సీఎం పర్యటన కార్య క్రమం రూపొందిస్తున్నట్లు సూత్ర పయంగా తెలిసిన సమాచారం.

# ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి 30వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , ఆగస్టు 4::**హైదరాబాద్ బషీర్‌బాగ్ లోని బాబుఖాన్ ఎస్టేట్‌లో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి 30వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు వలిగి ప్రభాకర్ ఎరుకల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి ఎరుకల మాట్లాడుతూ, ఎరుకల జాతికి జరుగుతున్న అన్యాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పలు వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ, ఎరుకల కమ్యూనిటీ కోసం ప్రకటించిన ఏకలవ్య కార్పొరేషన్‌కు ఇప్పటికీ చైర్మన్‌ను నియమించకపోవడం బాధాకరమని అన్నారు. ఏకలవ్య కార్పొరేషన్ ద్వారా ఎరుకల ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఊతమిచ్చే అవకాశముందని, ప్రభుత్వం వెంటనే చైర్మన్‌ను నియమించి, ప్రత్యేక బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఎరుకల జాతిలో చైతన్యం తీసుకురావడంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఎరుకల ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా సంఘం ముందుండి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు దాసరి కిషన్, జాతీయ ప్రధాన కార్యదర్శి గరిక శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు దేవరాయ సాయిలు, వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి కృష్ణ, రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఓలుగుత్తుల పోచయ్య, ఎరుకల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు బిజిలి శ్రీనివాస్, రుద్రాక్ష భాస్కర్, కట్ట రాజ్‌కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బోలుగుల భాగ్య, మహిళా ప్రధాన కార్యదర్శి అంగడి రజిత, జగిత్యాల జిల్లా కన్వీనర్ అంగిడి ధనంజయ్, ఎరుకల నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరమేశ్వర్ రెడ్డి ని కలిసిన పద్మశాలి కాలనీ కార్యవర్గం

● అధ్యక్షురాలు వేముల దీప





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మంగళవారం నాడు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి కాలనీ నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన అధ్యక్షురాలు దీప యెముల ఉపాధ్యక్షులు సదానందం ప్రధాన కార్యదర్శి బోగా వెంకటేష్ కోశాధికారి జయకర్ సంయుక్త కార్యదర్శి నర్సింహులు ఎల్.కే.యాదగిరి గౌడ్ కార్యవర్గ సభ్యులు రామాదేవి ఎన్. సుభాష్ ఎం., విజయ్ కుమార్ జి. సందీప్ జాదల వారి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం భవిష్యత్ కార్యాచరణపై వారు పరమేశ్వర్ రెడ్డి తో చర్చించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అధ్యక్షురాలు దీప కి పరమేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# కుషాయిగూడ బస్ స్టాప్ సమస్యల పరిష్కారానికి వినతి

● కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లకు వినతి సానుకూల స్పందన





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, ట్రాఫిక్ పోలీసుల అక్రమ చలాన్లపై ప్రజల్లో నెలకొన్న ఆందోళన, అలాగే రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్ల వల్ల బస్సుల రాకపోకలకు ఏర్పడుతున్న తీవ్ర ఇబ్బందుల నేపథ్యంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ని కలిసి వారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కుషాయిగూడలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్ల కారణంగా ప్రజలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యోగులు, ముఖ్యంగా వర్తకు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అలాగే ట్రాఫిక్ చలాన్ల అమలులో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను కూడా వివరించడం జరిగింది దీనిపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ సానుకూలంగా స్పందించి, సమస్యను పూర్తిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ అంశాన్ని ట్రాఫిక్ ఏసీపీ దృష్టికి, అలాగే ట్రాఫిక్ డీసీపీ దృష్టికి తీసుకెళ్లి, సమస్యను సమగ్రంగా వివరించి, వీలైనంత త్వరగా పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు కుషాయిగూడ ప్రజల ఇబ్బందులను గుర్తించి సానుకూలంగా స్పందించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి కి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ కి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు త్వరితగతిన శాశ్వత పరిష్కారం అందించాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, రేగొండ వెంకటేశ్వర్లు, పండాల గణేష్ గౌడ్, బ్రహ్మ చారి, నాలచెరువుల జనార్దన్, పిట్టల రాజు ముదిరాజ్, చినంగిని దయానంద్, రమేష్ చౌదరి, నాగరాజు, సకరామ్ చౌదరి, కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ రహదారిపై భద్రతా పనులను త్వరగా చేపట్టాలి...

● ఎన్‌హెచ్‌ఏ చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) రీజినల్ ఆఫీసర్ శివశంకర్ వినతి.

● వినతి పత్రాన్ని అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**ఆగస్టు 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** భువనగిరి నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి-163 పై రోడ్డు భద్రతా పనులను త్వరిత గతిన చేపట్టాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఎన్‌హెచ్‌ఏ చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) ఒ రీజినల్ ఆఫీసర్ శివశంకర్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సింగన్నగూడెం క్రాస్ రోడ్ , రామకృష్ణాపురం గ్రామ క్రాస్ రోడ్ , అనంతారం గ్రామ క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్‌లు , సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత ను దృష్టిలో ఉంచుకొని , ప్రతిపాదిత పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేసి , ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి...

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.





**ఆగస్టు 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళ వారం రోజు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇంద్రమ్మ ఇండ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులు గ్రామంలో ప్రస్తుతం సాగుతున్న మీవాన్ టెక్నాలజీ , ఏఏసీ లైట్ వెయిట్ ఇటుకల నిర్మాణ పనులను క్షుణ్ణం గా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లతో నేరుగా మాట్లాడి , పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధి దారులందరూ తమ ఇండ్ల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసు కోవాలని అధికారుల బృందం వారిని ప్రోత్స హించింది. అనంతరం బేస్‌మెంట్ లెవెల్ , బిలో బేస్‌మెంట్ లెవెల్ దశల్లో ఉండి , ఇంకా పనులు ప్రారంభం కాని ఇండ్లను అధికారులు ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఆయా ఇండ్ల నిర్మాణాలను వెంటనే వేగవంతం చేయాలని ఆదేశించారు. వీటితో పాటు రూఫ్ లెవెల్ , రూఫ్ కాస్ట్ , సెంటరింగ్ లెవెల్ దశల్లో ఉన్న ఇండ్ల ప్రగతి పై ఆరా తీస్తూ , పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.డి హౌసింగ్ ఏ డి అలివేలు , ఎంపీడీఓ , డిప్యూటీ ఈఈ , హౌసింగ్ ఏఈ , పంచాయతీ కార్యదర్శి , గ్రామ సర్పంచ్ , స్థానిక లబ్ధి దారులు , హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల సమస్యలపై ఆరా

● సభ్యత్వ సేకరణతో పాటు క్షేత్రస్థాయిలో పీఆర్టీయూ టీఎస్ ప్రత్యేక దృష్టి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 4:** సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని కేవలం నమోదుకే పరిమితం చేయకుండా, పాఠశాలల వద్దకే వెళ్లి ఉపాధ్యాయుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పీఆర్టీయూ టీఎస్ ప్రత్యేక చొరవ చూపుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మంగళవారం నంగునూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశమై వారి సేవా, విద్యా, పరిపాలనా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందని, ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని వంగ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సభ్యత్వ సేకరణకు ఉపాధ్యాయుల నుంచి మంచి స్పందన లభించిందని, సంఘం బలోపేతంతో ఉపాధ్యాయుల హక్కుల సాధనకు మరింత సమర్థంగా పని చేయగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు ఎర్ర పార్థసారథి, రామస్వామి, ఒగులం రాజిరెడ్డి, భూపతి రెడ్డి, నరేశ్, కొత్తపల్లి రవి, జైపాల్ యాదవ్, సింగాబట్టు, రామరాజు, కోరే రాములు, మహేందర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు..! దగా డీఎస్సీ

- డీఎస్సీపై సీబీఐ విచారణ జరపాలి.
- డీఎస్సీలో స్కాంపై బాధితులతో కలిసి ఉద్యమ శంఖారావం..!
- మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి.
- 1:1 జాబితాలో ఎం పికైన వారికీ ఉద్యోగాలు రాలేదని ఆరోపణ.
- డీఎస్సీ అక్రమాలపై పోరు మొదలైంది..
- డీఎస్సీ అక్రమాలపై రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ స్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం.
- నిలదీసిన విద్యార్థి, య ువజన, వైఎస్సార్‌సీపీ నాయకులు..!
- స్పోర్ట్స్ కోటాలో ఫేక్ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలిచ్చారంటూ ఆగ్రహం.
- బాధితులకు న్యాయం జ రిగేదాకా ఉద్యమం
- 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని ప్రకటన.
- మెరిట్ విద్యార్థులకు పార్టీ అండగా ఉంటామని స్పష్టీకరణ.
- నిరుద్యోగ యువత ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు..






**అనంత పురం బ్యూరో ఆగస్టు 04 ప్రజా వాణి** డీఎస్సీ--2025 అక్రమాలపై రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అనంతపురం నగరం తపోవనం కూడలిలో జి పి ఆర్ ఫంక్షన్ హాలులో నియోజకవర్గస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు. చంద్రబాబు సీఎం కాగానే తొలి సంతకం డీఎస్సీపై కాకుండా అవినీతిపై చేశారని విమర్శించారు. డీఎస్సీ--25లో జరిగిన అవినీతి, అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, ఇందుకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని, ప్రభుత్వ మెడలు వంచి అర్హులైన నిరుపేద మెరిట్ విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రికి పట్టిన గతే నారా లోకేష్‌కూ పడుతుందని వ్యాఖ్యానించారు. మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అని ఆరోపించారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో ఫేక్ సర్టిఫికెట్లతో తమకు కావాల్సిన వారిని అందలం ఎక్కించారని, కోట్లాది రూపాయల స్కాం జరిగిందని ఆరోపించారు. 1:1 నిష్పత్తిలో ఎంపికైన చాలామందికి ఉద్యోగాలు రాలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఈ జాబితాలో 250 మంది ఉన్నారని తెలిపారు. విద్యార్థులు, యువత జీవితాలతో మంత్రి నారా లోకేష్ ఆడుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాల ద్వారా శాశ్వత ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో కేవలం 811 టీచర్ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. 811 పోస్టుల కోసం 50 వేలకు పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో మెరిట్ వచ్చిన వారికి కాకుండా కొందరు అనర్హులకు పోస్టులు కట్టబెట్టారని ఆరోపించారు. ఇంతటితో ఆగబోమని, నష్టపోయిన ప్రతి బాధితుడికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ నెల 6, 7, 8, 9 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపడతామని, నిరుద్యోగ యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దుతామని, అన్యాయానికి గురైన వారిలో చైతన్యం తీసుకొస్తామని అన్నారు. ప్రజల పక్షాన నిలిచిన వారి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. చంద్రబాబు పాలన బ్రిటీష్ పరిపాలనకు తీసిపోని విధంగా సాగుతోందని విమర్శించారు. అందులో భాగంగానే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.

# జోగిపేట లో ఆషాఢమాస బోనాల వేడుకలు ఘనంగా.. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు







**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 04(జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆషాఢ మాస బోనాల సందర్భంగా అందోల్ మండలం జోగిపేట మున్సిపల్ పరిధిలో తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ఆలయంలో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, హారతులు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు కోరారు. ప్రతి ఇంట సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నల పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు ) సైలాని, పాత్రికేయ మిత్రులు ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.ం

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి:

- ఇదునూరి విజయ్ కుమార్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, ఆగస్టు 4:**పెద్దపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు ఇదునూరి విజయ్ కుమార్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి, వారికి సంస్థాగత పదవులు, బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు సముచిత అవకాశాలు కల్పిస్తే వారు మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

- ఆరు నెలల వరకు తల్లిపాలు అత్యంత అవసరం -- అంగన్వాడీ టీచర్ మంజుల



**ప్రజావాణి వేములవాడ టౌన్ 4 జులై 2026:**తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రం--1లో మంగళవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మాట్లాడుతూ, తల్లిపాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు అమృతంతో సమానమని పేర్కొన్నారు. ముర్రుపాలు శిశువుల జీర్ణవ్యవస్థను బలోపేతం చేసి, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, డయేరియా వంటి సమస్యల నుంచి రక్షిస్తాయని వివరించారు. అలాగే తల్లిపాలలో ఉండే ప్రోటీన్లు, విటమిన్లు, ఐరన్, హార్మోన్లు, ఎంజైములు శిశువుల మెదడు, కంటి అభివృద్ధికి తోడ్పడతాయని చెప్పారు. వైరస్‌లు, బ్యాక్టీరియాల నుంచి రక్షణ కల్పించడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, పోషకాహార లోపాలను నివారించడంలో కూడా అవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పుట్టిన బిడ్డకు కనీసం ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు అందించడం అత్యంత ప్రయోజనకరమని మంజుల సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాతతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి హరీశ్ రావు అండ..

- రూ.5 వేల ఆర్థిక సాయం



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 4:** నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు దేవులపల్లి కట్ట ఎల్లయ్య అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దేవులపల్లి కట్ట ఎల్లయ్య అంత్యక్రియల నిమిత్తం రూ.అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా డబ్బులను పంపించారు. నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా దేవులపల్లి కట్ట ఎల్లయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సహాయానికి స్పందించిన కుల పెద్దలు, కుటుంబ సభ్యులు మాజీ మంత్రి హరీశ్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, ఉపసర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి ఐలయ్య, దేవులపల్లి పెద్ద భూమయ్య, దేవులపల్లి రాజేందర్, కట్ట నరేశ్, కొమ్మన బాలరాజు, దేవులపల్లి నర్సింగరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డి ఎమ్ ఎచ్ ఓ

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాడు సందర్శించి ఆరోగ్య సేవల అమలు తీరును సమీక్షించారు. సందర్శన సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఔట్ పేషెంట్ సేవలు, గర్భిణీ స్త్రీలు శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, ఔషధ నిల్వలు, ల్యాబొరేటరీ సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు పట్టికలు, శుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఫార్మసీ, ఆరోగ్య కేంద్ర మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల నాణ్యతపై ఆరా తీసి, మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యాధికారి ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎదురవుతున్న కొన్ని పరిపాలనా, మౌలిక సదుపాయాల సంబంధిత అంశాలను వైద్యాధికారి డా. కె. ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని శ్రద్ధగా విన్న ఆయన, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
గతంలో ఇదే శ్రీరంగవరం పీహెచ్‌సీలో వైద్యాధికారిగా సేవలందించిన డా. కె. ఆనంద్, నేడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా తిరిగి తమ కేంద్రాన్ని సందర్శించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన సేవా దృక్పథం, సిబ్బందితో కలిసిమెలిసి పనిచేసే తీరును గుర్తుచేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. డా. ఆనంద్ కూడా తనకు శ్రీరంగవరం పీహెచ్‌సీతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

- హరీశ్ రావుపై వ్యక్తిగత వ్యాఖ్యలు సహించబోమన్న బీఆర్ఎస్ యువ నాయకులు



**ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు 4:**మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ యువ నాయకులు మంగళవారం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లో అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. హరీశ్ రావు వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా, ఆధార రహిత ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం, ముఖ్యంగా రైతాంగ సంక్షేమం కోసం మాజీ మంత్రి హరీశ్ రావు అహర్నిశలు శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. కాళేశ్వరం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర రైతాంగానికి సాగునీటి భరోసా కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాంటి నాయకునిపై క్షుద్రపూజలు చేస్తున్నారని, రైతులు సంతోషంగా ఉండకూడదని కోరుకుంటున్నారని ఆరోపించడం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని నాయకులు అన్నారు. ఇలాంటి నిరాధార వ్యాఖ్యలను పునరావృతం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజుగోపాల పేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనగోని పరశు రాములు, చింటు గౌడ్, సల్లారం రాజశేఖర్ రెడ్డి, కాటం వంశీ, ఆకుల రాజు, దువ్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ పుడతామో లేదో...

- కోట్లు ఉన్న సావును కొనలేము...
- తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్



**యాదాద్రి భువనగిరి ఆగస్టు 04 (ఆదాబ్ హైదరాబాద్):**ఒకప్పుడు ఇందులో ఒక్క నోటు కోసం వంద మందిని అడిగిన రోజులున్నాయి.. కాలం ఎప్పుడు ఒకేలా ఉండదు. నేనేం పెద్ద తోపు అని చెప్పలేదు ఇక్కడ. సంపాదించడమే కాదు , అనుభవించే రాత కూడా ఉండాలి. ఆనందాన్ని ఆపుకుని , సంతోషాన్ని సంపుకుని సంపాదించి ఎవడికిపెడతావ్ చెప్పు. నీ టైమ్ బాగుంటే పాప పుణ్యాలను బట్టి ఇంకో 20 ఏళ్లు బతుకుతావు. చాలా మంది నాకు చెప్పే డైలాగ్ ఇప్పుడు సంపాది స్తే తర్వాత సుఖ పడొచ్చు. తర్వాత ఏంది సుఖపడేది నా బొంగు..చూడాలి అంటే కళ్ళు కనపడవు ,చేయాలంటే కాళ్ళు కదలవు..మానవ జీవితం నువ్వు పుట్టి ఏం లాభం.. ఎన్ని కోట్లు సంపాదించినా కూడా తప్పకుండా ఏదోక రోజు పోవాడం కాయం. తర్వాత నీ కష్టంతో సంపాదించిన ఎకరాలు , కోట్లు , బంగారు , కార్లు వీటి కోసం ఒక చిన్న యుద్ధమే జరుగుతుంది. ,చూస్తున్నావ్ గా ప్రస్తుతం టీవీ లలో...పోయాక లక్ష రూపాయల సమాధి కట్టి , అపుడపుడు టెంకాయ కొట్టి , ఆరు నెలలు స్టేటస్ పెట్టి..అంతా నిన్ను మర్చి పోతారు..నీ వాళ్ళు , నా వాళ్ళు ఎవ్వరైనా అంతే..అందుకే చెప్పేది అనుభ వించు రాజా అని మళ్ళీ పుడతామా ఏంది..! అని డబ్బు అనుకుని ఉంటే మన గతి ఏమిటి..ఒకసారి ఆలోచించండి.

# తడకపల్లి మనోజ్ మృతి పట్ల వంగ రాజేశ్వర్ రెడ్డి సంతాపం



**నంగునూరు, ఆగస్టు 4:** నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన తడకపల్లి మనోజ్ అకాల మరణం పట్ల ప్రముఖ పారిశ్రామికవేత్త నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మనోజ్ నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, మనోజ్ అకాల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మనోజ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ తన వంతు అండగా ఉంటానని భరోసా కల్పించారు

# ఆపదలో అండగా నిలిచిన ఉపాధ్యాయులు

- స్కావెంజర్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



**రాయపర్తి, ప్రజావాణి నడి కూడా:** మానవత్వాన్ని చాటుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాయపర్తిలో స్కావెంజర్‌గా పనిచేస్తున్న శ్రీమతి మాట్ల ప్రేమలత కుమార్తె ప్రసూతి సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అవసరమైన సమయంలో చేయూతనందించిన ఉపాధ్యాయ బృందం సేవాభావాన్ని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఆపదలో తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సామాజిక బాధ్యత, మానవీయ దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణన్ని రక్షించాలి

- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ కమిషనర్ విజయ్ కృష్ణ రెడ్డి జోనల్ కమిషనర్ రాధికా గుప్తా పాల్గొని, నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఒక్కో వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలం. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోమ్మక్ కళ్యాణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి అఖిలపక్ష కమిటీ నేతలు



**మేడిపల్లి ఆగస్టు 04( మన ప్రజావాణి)** బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమి తులైన బోమ్మక్ కళ్యాణ్ కుమార్ ని బోడుప్పల్ అఖిలపక్ష కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థ నాయకత్వం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్దుల సత్యనారాయణ యాదవ్, చీరాల జంగయ్య, రాపోలు రామస్వామి, అయిలయ్య, ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు

# గిరిజన బాలుర వసతి గృహాము సందర్శించిన

- మండల ప్రత్యేక అధికారి (MSO) లోనావత్ లోకిలాల్, PD హోసింగ్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 04** ఈరోజు మండల ప్రత్యేక అధికారి (MSO) లోనావత్ లోకిలాల్, PD హోసింగ్ అడవిదేవులపల్లి మండలములోని గిరిజన బాలుర వసతి గృహము సందర్శించి స్టాక్ రూమ్ మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించనైనది. అట్లాగే విద్యార్థులకు అందించే ఆహారంలో సరైన నాణ్యత గల వస్తువుల నిర్వహణ ఉండాలని తగు సూచనలు జారీ చేయనైనది. వీరి వెంట MPDO హోందాని గారు మరియు వీూా యం.డి మోసిన్ బిన్ అహ్మద్ , AE హోసింగ్ శ్రీ ధర్మరాజు హాజరైనారు.

# తేనేపల్లి ఎస్టీ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలి ప్రజలు మరియు పూతలపట్టు ప్రభాకర్ డిమాండ్

- జిల్లా కలెక్టర్ కు తేనేపల్లి గ్రామ ప్రజల విన్నపం.
- ఇక మౌనం కాదు ప్రజల వ క్షాన కాంగ్రెస్ పోరాటం ఆగదు.
- పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సీనియర్ పూతలపట్టు ప్రభాకర్ వెల్లడి.....



**పూతలపట్టు ఆగస్టు 4 ప్రజావాణి :** తేనెపల్లె ఎస్టి కాలనీని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ పూతలపట్టు ప్రభాకర్, ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి ప్రజల పరిస్థితులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూతలపట్టు ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఎస్టీ కాలనీ నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో వెనుకబడి ఉండటం ప్రభుత్వ పాలనకు సిగ్గుచేటు అని, స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన తేనేపల్లి గ్రామంలో ప్రజలకు త్రాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, నివసించడానికి ఇల్లు, ఇంటి స్థలాలు, స్మశానం, కనీస సౌకర్యాలు లేదని, మండిపడ్డారు. అనంతరం అభివృద్ధికి నోచుకోని ఈ గ్రామం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. వృద్ధాప్య వితంతు పింఛను అర్హులైన వారికి అందడం లేదని, ప్రభుత్వ రుణాలు సంక్షేమ పథకాలు గ్రామంలో నివసిస్తున్న అనేక కుటుంబాలకు లబ్ధిపొందకుండా వెనుకబడ్డారని ఆయన తెలియజేశారు. ప్రజలు ఎన్నిసార్లు అధికారులు వేడుకున్న స్పందన శూన్యమని ఎస్టీ ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరంగా ఉందని తెలిపారు. ఎస్టీ కాలనీ గ్రామ అభివృద్ధికి చిత్తూరు జిల్లా కలెక్టర్ వెంటనే గ్రామాన్ని స్వయంగా సందర్శించి ప్రజల కన్నీటి గాధను విని అధికారులతో పలు సమస్యలను తెలియపరచి పరిష్కారానికి మార్గం చూపాలని గ్రామ అభివృద్ధికి ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకున్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ బీసీ బీసీ గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ధోరణి వెంటనే మారాలని రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పేద కుటుంబానికి అందే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని అవసరమైతే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపట్టడానికి కూడా కాంగ్రెస్ పార్టీ వెనుకాడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ తేనేపల్లి గ్రామాన్ని అత్యవసరంగా సందర్శించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దెయ్యాల రమేష్ బాబు చిత్తూరు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు తికారాం, సీనియర్ నాయకులు వెంకటేష్, కుమారి రెడ్డి, సుధాకర్ గంగాధరం, సెల్వం జై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి

- మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందన
- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సీఎంను కలిసిన బల్లా పల్లవి





**అనంత పురం బ్యూరో ఆగస్టు 04 ప్రజా వాణి** మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందడం జరిగింది. అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం వెలగపూడి లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి మార్కెట్ యార్డ్ సంబంధించిన విషయాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ-నామ్ (ఈ నామ్ వ్యవస్థపై:ప్రస్తుతం అమలులో ఉన్న ఈ-నామ్ విధానం వల్ల రైతులు ఆశించిన స్థాయిలో ప్రయోజనం పొందడం లేదని, ఓపెన్ ఆక్షన్ విధానాన్ని అమలు చేస్తే రైతులకు మెరుగైన ధరలు లభిస్తాయని వివరించడం జరిగింది. అలాగే, ఈ-నామ్ ద్వారా రైతులకు ఎంత ధర లభిస్తుందో కూడా స్పష్టత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలియజేయగా, ముఖ్యమంత్రి స్పందిస్తూ, "ఈ అంశంపై వర్క్ అవుట్ చేయండి. రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థను కొందరు వేరే విధంగా ఉపయోగిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి." అని అధికారులకు సూచించారు. 2) జంబో ఫ్రూట్ షెడ్ నిర్మాణం:పండ్లను ఎండ, వర్షం నుంచి రక్షించి రైతులకు మెరుగైన ధరలు లభించేలా జంబో ఫ్రూట్ షెడ్ నిర్మించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. 3) పాత గోదాముల తొలగింపు: ఖాళీగా ఉన్న శిథిలావస్థ గోదాములను తొలగించి పశువుల మార్కెట్‌కు అదనపు స్థలం అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదించడం జరిగింది.
4) పాత మార్కెట్ యార్డ్ కార్యాలయం తొలగింపు: ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న కార్యాలయ భవనాన్ని తొలగించి, ఆ స్థలాన్ని వాణిజ్య సముదాయం నిర్మాణానికి వినియోగించాలని కోరడం జరిగింది. 5) కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం:పీపీపీ విధానంలో సుమారు 50 దుకాణాలతో వాణిజ్య సముదాయం నిర్మించి ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే ప్రతిపాదనను వివరించడం జరిగింది. 6) నూతన మార్కెట్ యార్డ్ కార్యాలయం అభివృద్ధి:ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న కార్యాలయాన్ని ఆర్‌సీసీ భవనం పై అంతస్తుకు తరలించి, ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, సమావేశ మందిరం వంటి ఆధునిక వసతులతో నూతన కార్యాలయంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడం జరిగింది. 7) సి.సి. డ్రెయిన్ నిర్మాణం:పశువుల మార్కెట్‌లో మురుగు నీటి పారుదల కోసం సి.సి. డ్రెయిన్ నిర్మించి పరిశుభ్రతను మెరుగుపరచాలని కోరడం జరిగింది. 8) ప్రహరీ గోడ నిర్మాణం:మార్కెట్ యార్డ్ పశ్చిమ వైపున కొత్త ప్రహరీ గోడ నిర్మించి భద్రతను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా పీపీపీ విధానంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా దుకాణాల ఏర్పాటు ప్రతిపాదనను అభినందిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం స్థానిక రాజకీయ పరిస్థితులుపలు ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగింది

# ఐసెట్--2026 ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

- వెబ్ ఆప్షన్స్‌పై ప్రత్యేక అవగాహన



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 4** ఎంబీఏ, ఎంసీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్--2026 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ధ్రువపత్రాల పరిశీలన క రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కొనసాగుతోంది. సోమవారం ప్రారంభమైన ఈ ధ్రువపత్రాల పరిశీలన మంగళవారంతో రెండవ రోజుకు చేరుకుందని పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ ధ్రువపత్రాల పరిశీలన కేంద్రానికి ఇప్పటికే విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తొలి రెండు రోజుల్లోనే సుమారు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై తమ విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస, ప్రత్యేక రిజర్వేషన్ తదితర ధ్రువపత్రాలను పరిశీలనకు సమర్పించి ధ్రువీకరించుకున్నారని తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం విద్యార్థులకు వెబ్ ఆప్షన్స్ నమోదు విధానం, కళాశాలల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కోర్సుల ప్రాధాన్యత, సీట్ల కేటాయింపు విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలో పాటించాల్సిన సూచనలు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అభ్యర్థులు తమ ర్యాంకు, ఆసక్తి, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలనకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు అవసరమైన జిరాక్స్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కళాశాలలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో సయ్యద్ షాహెబాజ్, వి. రామకృష్ణ, వై. రాజు, పాతూరి శ్రీనివాస రెడ్డి, జి. మధుబాబు, బి. విజయకుమార్, పి. సంతోష్, పి. కిషోర్, అలాగే మంజుల, వాణి తదితర అధ్యాపకులు, సిబ్బంది సేవలందించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఏర్పాటుచేసిన సౌకర్యాలపై అభ్యర్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన అభ్యర్థులు కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరై ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లు పరిశీలించిన అనంత

- రాయలసీమ లిఫ్ట్‌తో కరువు జిల్లాలకు ప్రయోజనకరం
- రేవంత్‌రెడ్డితో రహస్య ఒప్పందం చేసుకున్న చంద్రబాబు
- హంద్రీనీవాను 11 వేల క్యూసెక్కులకు పెంచాలి
- సీమకు ద్రోహం చేసి చరిత్రహీనులుగా మిగిలిపోవద్దు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 4 ప్రజా వాణి** రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా నంద్యాల జిల్లాలోని గోరుకల్లు రిజర్వాయర్, అవుకు టన్నెల్, రిజర్వాయర్‌ను నంద్యాల జిల్లా వైసీపీ నేతలతో కలిసి పరిశీలించిన వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ : రాయలసీమ అంటేనే కరువు ప్రాంతం. 1996లో చంద్రబాబు గాలేరు--నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు శంకుస్థాపన మాత్రమే చేశారు. పనులను ముందుకు తీసుకెళ్లలేదు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో హంద్రీనీవా, గాలేరు--నగరి, వెలిగొండ పూర్తి చేసి ఉంటే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మేరకు మనకు నికర జలాలు అందేవి. వైఎస్ రాజశేఖరరెడ్డిసీఎం అయ్యాకే సాగునీటిప్రాజెక్టులు పరుగు పెట్టాయి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44 వేల క్యూసెక్కులకు పెంచిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిది. వైఎస్ చలవతోనే హంద్రీనీవా పనులు శరవేగంగా సాగాయి. వైఎస్ఆర్ కృషితోనే 2012 నుంచి కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా వస్తున్నాయి. హంద్రీనీవా తొలి దశ పనులతో పాటు రెండో దశలో 75 నుంచి 80 శాతం పనులు వైఎస్ హయాంలోనే పూర్తయ్యాయి. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ప్రాజెక్టులను పట్టించుకోలేదు. హంద్రీనీవా, గాలేరు--నగరి, తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీలను పట్టించుకోలేదు. ఆయకట్టుకు నీరందించలేదు. ఈ రోజు హంద్రీనీవా కోసం వంద రోజుల్లో రూ.3800 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. తొలి దశ పనులను 3850 క్యూసెక్కులకు పెంచామని చెబుతున్నా వాస్తవానికి 2700 క్యూసెక్కులు కూడా రాలేదు. రెండో దశలో లైనింగ్ పేరుతో దోపిడీ చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుంది. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చేసుకున్న రహస్య ఒప్పందం కారణంగా సీమ ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టుపెట్టారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగల నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులకు నీళ్లను మళ్లిస్తోంది. అయినా చంద్రబాబుకు పట్టడం లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మనం కూడా తక్కువ సమయంలో ఎక్కువ నీళ్లను తీసుకెళ్లవచ్చు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎన్జీటీ అనుమతి లేదని చంద్రబాబు సాకులు చెబుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి ఆయనకు లేదు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబు రాజకీయంగా ఎంతో ఎదిగారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఆయన ఎప్పుడు సీఎంగా ఉన్నా సీమకు ద్రోహమే చేస్తున్నారు. తక్షణం రాయలసీమ లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు హంద్రీనీవాను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలి. రాయలసీమలోని ప్రజాప్రతినిధులు కూడా తమ గళం విప్పి చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలి. లేనిపక్షంలో మీరంతా చరిత్రహీనులుగా నిలిచిపోతారు.

# ఎల్‌నినో ప్రభావంతో వేరుశనగకు తీవ్ర నష్టం

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు శాస్త్రవేత్తల సూచనలు

**మన ప్రజావాణి చౌడేపల్లి:ఆగస్టు 04** ఎల్‌నినో ప్రభావంతో చౌడేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ కే. మంజుల ఆధ్వర్యంలో పెరుమాళ్లపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం, కేవీకే, అగ్రి పాలిటెక్నిక్ కలికిరి శాస్త్రవేత్తల బృందం కొండామరి, వెంగళపల్లి, దిగువపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించి పంటలను పరిశీలించింది. వర్షాభావం కారణంగా వేరుశనగ పంట చాలా చోట్ల ఎదుగుదల లేకుండా ఎండిపోతున్నట్లు గుర్తించారు. అంతర వరుసలుగా సాగు చేసిన అలసంద, అనుములు కూడా వాడిపోవడంతో అనేక పొలాలు



బీడుగా మారినట్లు తెలిపారు. బోర్లలో నీటి మట్టం తగ్గిపోవడంతో సూపర్ నేపియర్, జొన్న వంటి పశుగ్రాస పంటలు కూడా ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఆగస్టు--సెప్టెంబర్ నెలల్లో వర్షాలు కురిసినట్లయితే కంది, అలసంద, అనుములు, ఉలవ, పెసర, మినుము,కొర్ర,జొన్న, సజ్జ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే పంట అవశేషాలు, ఎండిన ఆకులు, చిరుకొమ్మలను కూరగాయలు, పండ్ల తోటలు, పూల తోటల్లో ఆచ్ఛాదన (మల్చింగ్)గా వినియోగించడం ద్వారా నేలలో తేమ నిల్వ ఉండటంతో పాటు అవి కుళ్లి సేంద్రియ ఎరువుగా ఉపయోగపడతాయని వివరించారు. పొలాల వద్ద వర్షపు నీటిని నిల్వ చేసే గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని సూచించారు. పర్యటనలో పెరుమాళ్లపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ ఎం. రెడ్డి కుమార్, శాస్త్రవేత్త డాక్టర్ కె.ఆర్. ఠాగోర్, మండల వ్యవసాయ అధికారి మోహన్, సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ ఎస్. సోమశేఖర బాబు, అగ్రి ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ అధ్యాపకురాలు జ్యోత్స్న, విద్యార్థినులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# డబ్బా పాలు వద్దు - అమ్మ పాలు ముద్దు

- పసర-4, అభ్యుదయ కాలనీలో తల్లిపాల వారోత్సవాలు.
- తల్లిపాలు అమృతం లాంటివి.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):–** గోవిందరావుపేట మండలం పసరలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పసర-4 మరియు అభ్యుదయ కాలనీ అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. తల్లిపాల వలన కలిగే ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేశారు. డబ్బా పాలు వద్దు - అమ్మ పాలు ముద్దు అనే నినాదంతో తల్లిపాలు అమృతం లాంటివని వివరించారు. జయ నర్సింగ్ హోమ్ లో డెలివరీ అయిన తల్లులను, గృహ సందర్శనల ద్వారా బాలింతలను కలిసి అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడం వల్ల మొదట వచ్చే చిక్కని పసుపు రంగు పాలు కొలెస్ట్రమ్ వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది తల్లికి బిడ్డకు అనుబంధం పెరుగుతుంది. తల్లి గర్భసంచి యధాస్థానానికి త్వరగా వస్తుంది. బాలింతలు తినాల్సిన ఆహారం గురించి కూడా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. కుమారస్వామి పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడి టీచర్లు K. పద్మారాణి, P. సరిత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తల్లులకు అవగాహన కల్పించారు.

# మూడు గ్రామాల బిజెపి పార్టీ ముగ్గురు సర్పంచ్‌లు బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక

- హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో బీజేపీకి పార్టీ కి ఈటలకు భారీ షాక్
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సిరిసేడు సర్పంచ్ కుమార్ వంతడువుల సర్పంచ్ రాజేష్ టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు





**జమ్మికుంట ఆగస్టు 4 (ప్రజావాణి)**హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు బీఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో నందినగర్ నివాసం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సిరిసేడు సర్పంచ్ కుమార్ వంతడువుల సర్పంచ్ రాజేష్ టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారుఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూకేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి సంక్షేమం ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెక్కుచెదరలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు బీజేపీ కూడా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయాలకే పరిమితమైందనిఅన్నారుకాంగ్రెస్ బీజేపీ పాలనలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని గ్రామస్థాయిలో ఆ రెండు పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నా రని తెలిపారురాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారుకేసీఆర్ మళ్లీ తెలంగాణకు నాయకత్వం వహించాల ని బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని సర్పంచ్‌లు అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని ఆయన నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసంఉందనితెలిపారు హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ ఎంపీపీవెంకటేష్ పాల్గొన్నారు.

# ఇల్లు ఒక ప్రభుత్వం పట్టాలు మరో ప్రభుత్వం రోడ్లు మాత్రం ఇంకా బురదలోనే

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ నియోజకవర్గంలోని చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీ దుస్థితిపై ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ దృష్టి సారిస్తారా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లేకపోవడంతో ప్రతి వర్షానికి రోడ్లు బురదమయంగా మారి రాకపోకలు దుర్భరంగా మారుతున్నాయి. కాలనీవాసులు చెబుతున్న వివరాల ప్రకారం, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అందించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి పట్టాలు పంపిణీ చేసింది. అయితే మౌలిక సదుపాయాల కల్పన మాత్రం ఇప్పటికీ పూర్తి కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్న కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారా అనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కూడా కాలనీని సందర్శించి తక్షణమే సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇళ్లు వచ్చాయి పట్టాలు వచ్చాయి కానీ బురద రోడ్లపై నడవాల్సిందేనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మౌలిక సదుపాయాల రూపంలో ఎప్పుడు కనిపిస్తాయి అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ స్పందించి కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఫలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రయత్నం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సాయిరాశీ నగర్‌లో ప్రతిపాదిత విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటును విరమించుకున్న అధికారులు ప్రభుత్వ భూమి పరిరక్షణకు ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశం. కాప్రా డివిజన్ పరిధిలోని సాయిరాశీ నగర్, సర్వే నెం. 710లో ఉన్న 1 ఎకరం 12 గుంటల ప్రభుత్వ భూమిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన అభ్యంతరాల నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించారు. ఈ అంశంపై టీజీఎస్‌పీడీసీఎల్ మెద్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ పి.వి. రమేష్ హబ్సిగూడ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకన్న పెద్దపంగ మరియు ఇతర విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశమై స్థానిక ప్రజల అభిప్రాయాలను, వారి ఆందోళనలను వివరించారు. నివాస ప్రాంతానికి సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం పట్ల ప్రజల్లో ఉన్న



అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించిన విద్యుత్ శాఖ అధికారులు, సాయిరాశీ నగర్‌లో ప్రతిపాదించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటును విరమించుకోవాలని నిర్ణయించారు. అదే సమయంలో సర్వే నెం. 710లోని 1 ఎకరం 12 గుంటల ప్రభుత్వ భూమి భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించేందుకు కేవలం ప్రహరీ గోడ మాత్రమే నిర్మించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటు ప్రభుత్వ భూములను కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్న కి, అలాగే కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బైరీ నవీన్ గౌడ్ అన్న కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపిన చొరవను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బైరీ నవీన్ గౌడ్, స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కొత్త నందికొండ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 04:**అడవిదేవులపల్లి మండలం కొత్త నందికొండ గ్రామానికి చెందిన రామావత్ నాను గారు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మన జన నాయకుడు పేదల పెన్నిధి పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు

- జననేత కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదినాన్ని ఘనంగా జరిపిన నియోజకవర్గ యువత
- జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మా అన్నదాన కార్యక్రమం
- స్థానిక గాంధీ చౌ రస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన యువత





**జమ్మికుంట ఆగస్టు 4( ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ కేంద్రంలోని శివాలయంలో కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడంజరిగిందిజమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమంతో పాటు గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తన ప్రస్థానం కార్మిక కర్షక వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగిన సందర్భంలో 2001లో విలాసాగర్ గ్రామానికి యువ సర్పంచిగా హమాలి కార్మిక సంఘం అధ్యక్షులుగా ఆర్టీసీ డిపో యూనియన్ అధ్యక్షులుగ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్మికుల యొక్క సమస్యలనురైతాంగ సమస్యలను పట్ల నిబద్ధతతో వారికి అండగా నిలిచిన మన నాయకుడు పింగిలి రమేష్ అన్న వ్యాపార వర్గాలకు కార్మికులకు రైతులకు మధ్య వారధిగా పనిచేసిన గొప్ప నాయకుడు రమేష్ అన్న యువతకు ఆదర్శంగా పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటూ అన్నా అంటే నేను ఉన్నాను అంటూ భుజం తట్టి ముందుకు నడిపిన నాయకుడు రమేష్ అన్న రానున్న రోజుల్లో మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని నిన్ను నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో గొప్ప పదవులను పొంది కార్మిక కర్షక యువత కార్యకర్తల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా కోరుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డియూత్ నాయకులు జెకె జోడు కుమారస్వామి వొల్లాల శ్రీకాంత్ గౌడ్ పింగిలి మహేష్ పాత రాజేష్ రాకేష్ మహేష్ అభి సురేష్ రావుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# వీర్నపల్లి మండల జానపద కళాకారుల కమిటీ నియామకం...!





**వీర్నపల్లి ఆగస్టు 04 ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తీగల రాజేశం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు వీర్నపల్లి మండల జానపద కళాకారుల సమక్షంలో మండల కమిటీనీ వేయడం జరిగింది ఇట్టి మండల కమిటీ అధ్యక్షులు దర్శనాల లింబాద్రి,గౌరవ అధ్యక్షులు నేరల్ల ముత్యం,మొగిళోజి మురళి, ప్రధానకార్యదర్శి భూత అంజయ్య, ఉపాధ్యక్షులు క్యారం బాబు,రాయిని కాశీరం,కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూత శ్రీనివాస్, కార్యదర్శులు సూతరీ మల్లయ్య, మల్లారపు దేవయ్య, సంయుక్త కార్యదర్శి చిదుర నాగరాజు, కోశాధికారి మదుపు తిరుపతి రెడ్డి,ప్రచార కార్యదర్శి వీటూరి సతీష్,కార్యవర్గ సభ్యులు కాశీరం, లచ్చయ్య, లక్ష్మన్, రాజయ్య లతో కూడిన వీర్నపల్లి జానపద కళాకారుల కమిటీనీ వేయడం జరిగింది

# ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా జానపద పాటల పైన అవగాహన.

**ఐరాల ఆగస్టు 4 ప్రజావాణి :** ఐరాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లా మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో జానపద పాటల పైన విద్యార్థులకు అవగాహన కలుగు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి జానపద కళాకారుడుగా పేరుపొందిన కలకట రెడ్డప్ప కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే జానపద పాటల పైన అవగాహన కల్పిస్తూ, జానపద పాటలు పాడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు సాంఘిక, సాంస్కృతిక, జానపద పాటల పైన ఆసక్తి కలిగి ఉండాలని, దేశ జానపద భక్తి పాటలను మర్చిపోకూడదని సాంప్రదాయబద్ధంగా నిరంతరం వాటిని కొనసాగించే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం కలకట రెడ్డప్పను కళాశాల అధ్యాపకుల బృందం చే ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# జీడిమెట్ల ఇండస్ట్రియల్ ప్రాంతం లో ఫిక్స్డ్ టర్మ్ కార్మికులను రెగ్యులరైజ్ చెయ్యాలి

- బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు




MTAR Technologies LTD EOU కంపెనీ లో తమను రెగ్యులరైజ్ చేయమని కోరుతూ గత 5 రోజుల నుండి నిరసన కోణసాగిస్తున్న కార్మికుల శిబిరాన్ని మంగళవారం నాడు బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ తో కలిసి సంధర్శించి కార్మికులకు మద్ధతు తెలిపారు న్యాయమైన డిమాండ్ల సాధనకు లక్ష్మారెడ్డి సంగీభావం ప్రకటించారు.యాజమాన్యం తో చర్చలు జరిపి వెంటనే పరిస్కరించాలనీ అధేశించారు ఎమ్ డి శనివారం వచ్చి పరిస్కరిస్తారణి యాజమాన్యం హమీ ఇవ్వడశీ జరిగింధి.వారంధరిణిని క్రమబద్ధం చేయకుంటే పెద్దఎత్తున కదలి వస్తామని హరించారు ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ నాయకులు సుశాంత్ రెడ్డి పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ను ఆకస్మికంగా పరిశీలించిన

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు04:** పోలీసు కార్యాలయంలోని జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేసుల రికార్డుల నిర్వహణ,పెండింగ్ కేసుల వివరాలు,నేర గణాంకాల నిర్వహణ,సీసీటీఎన్ఎస్ లో కేసుల నమోదు విధానం, రికార్డుల భద్రపరిచే విధానం, డిజిటల్ డేటా భద్రత, కార్యాలయ పరిపాలనతో పాటు ఇతర సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించారు.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని, కేసుల దర్యాప్తుకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందుబాటులో ఉంచేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.అలాగే ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం,పారదర్శకత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ పరిశీలనలో డీసీఆర్బీ డీఎస్పీ జనయ్య, డీఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగార్జున,సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రారం పెద్ద చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**పటాన్‌చెరు, ఆగస్టు 4 (ప్రజావాణి):**సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువులో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.మృతుడు సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ప్రారంభ విచారణలో మృతుడు తన దుస్తులను చెరువు కట్టపై వదిలివేసి చెరువులోకి దిగిన అనంతరం మునిగి మృతి చెందినట్లు అనుమానిస్తున్నట్లు వెల్లడించారు.సమాచారం అందుకున్న పటాన్‌చెరు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.మృతుడి వివరాలు, ఆచూకీ తెలిసిన వారు లేదా అతని కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## తోటి కళాకారుడికి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర కళాకారుల బృందం




**జమ్మికుంట ఆగస్టు 4 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా వీణవంక మండలంకనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు వేముల పోచమల్లు (70) సంవత్సరములు అనుతడు తేదీ:3- 8 -2026 సోమవారం రోజున రాత్రి మరణించినారుఇట్టి విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక కళాకారులు కనపర్తికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించివారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు ఈ సందర్భంగా కళాకారులు గోనెల సమ్మన్ననర్సింగోజు రవీంద్రచారిపంజాల శ్రీదర్ గౌడుమాట్లాడుతూపోచమల్లు తన జీవితాన్ని కళలకు అంకితం చేశారని పౌరాణిక యక్షగాన సాంఘిక నాటికలుచిరుతల రామాయణ కళా ప్రదర్శనలతో తనవంతుగా కళలను కాపాడి కళారంగానికి ఎనలేని సేవలు అందించినారని వారిని స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగోజు రవీంద్ర చారి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పంజాల శ్రీధర్ గౌడ్ జమ్మికుంట మండల అధ్యక్షులు వేముల అశోక్ వీణవంక మండల అధ్యక్షులు ముత్యాల హుస్సేన్ నాయి కళాకారులు దాసరి కొమురెల్లికనపర్తిగ్రామకళాకారులు తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాల పై అవగాహన కార్యక్రమం



**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 04. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం బూర్గం గుంపులో ఆగస్టు 1 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, రెండు అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారం అని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో అవసరమని తెలిపారు. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అవి శిశువు ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెంపు, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కు ఎంతో దోహద పడతాయని వివరించారు. గర్భిణీలు, బాలింతలు తల్లిపాల ప్రాముఖ్యత ను తెలుసుకుని ప్రతి చిన్నారికి తల్లిపాలు అందేలా అందరూ కలిసి కృషి చేయాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రామలక్ష్మి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, జమున, అంగన్ వాడి టీచర్లు బంగారి సమ్మక్క, గంగాల స్వరూప, వార్డు సభ్యుడు కంగాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్నినో నేపథ్యంలో త్రాగు నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టి నిరంతర పర్యవేక్షణ ఉండాలి

- ప్రజా ఫిర్యాదులపై దృష్టి పెట్టి సకాలంలో పరిష్కరించండి
- పుట్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సుడిగాలి పర్యటన




**అనంత పురం బ్యూరో ఆగస్టు 04 ప్రజా వాణి** ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజల ఫిర్యాదులపై దృష్టి పెట్టి సకాలంలో పరిష్కరించాలని, త్రాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు.-మంగళవారం పుట్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయా శాఖల మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పించుకోకుండా పరిష్కార మార్గాలను చూడాలన్నారు. పుట్లూరు మండలం నుంచి జిల్లా కేంద్రంలో జరిగే పీజీఆర్ఎస్ కు వందల సంఖ్యలో సమస్యలు వస్తున్నాయని, మండల కేంద్రంలో సక్రమంగా పరిష్కారం చేస్తే అక్కడ వరకు రావాల్సిన అవసరం లేదని, పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండరాదని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఎల్నినో నేపథ్యంలో ఏ ఒక రైతు కూడా నష్టపోకూడదని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేకుండా బోర్లను నిరంతరం పర్యవేక్షించాలని, సోర్స్ నీటిమట్టం గమనిస్తుండాలని, ముందే ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ ఏపీ సిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని, యాక్షన్ ప్లాన్ తయారు చేసి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు-ఈ సమావేశంలో తహసీల్దార్ బాలమ్మ, ఎంపిడిఓ అలివేలమ్మ, ఎంఈవో శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారిణి కాత్యాయని, వెటర్నరీ డాక్టర్ సువర్ణ, డిప్యూటీ ఎంపిడిఓ లు బాబా ఫక్రుద్దీన్, శివ ప్రసాద్, ఏపీ ఏం ఖలీం, ఏపీఓ తులసి ప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి:

- సీఐటీయూ కార్యదర్శి జ్యోతి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 4:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న ఆగస్టు 10 జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పెద్దపల్లి కాలేజీ గ్రౌండ్‌లో జైలు భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం జి. జ్యోతి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసి యజమానులకు లాభం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి నిధులు తగ్గించడంతో పాటు యంత్రాల వినియోగానికి అవకాశం కల్పించడం వల్ల పేదలకు ఉపాధి కల్పిస్తున్న 100 రోజుల పని పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందన్నారు.విద్యుత్ సంస్కరణల పేరుతో రైతులు, గృహజ్యోతి లబ్ధిదారులు, పేద ప్రజలకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను రద్దు చేసే విధంగా 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. అలాగే కార్పొరేట్ వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పిస్తూ విదేశాల నుంచి ధాన్యాలను దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా పోతుందని పేర్కొన్నారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ అంశాలపై గ్రామాలు, పట్టణ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని, ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. వెంకటస్వామి, బొంకూరు సాగర్, రాజయ్య, చింతల మరియ, అన్వేష్, దేవమ్మ, కనకలక్ష్మి, కొండయ్యతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# బోనకల్ విజన్ ఆంధ్ర రిపోర్టర్ సత్యానందంకు ఘన నివాళి...

- పాల్గొన్న విజన్ ఆంధ్ర ఎడిటర్ జక్కుల నరేందర్
- తెలంగాణ ఇంచార్జీ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు 20వేల ఆర్థిక సహాయం
- బాధిత కుటుంబానికి భ విష్యత్తులోనూ అండగా ఉంటామని హామీ




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్.గోవిందాపురం గ్రామానికి చెందిన విజన్ ఆంధ్ర కుటుంబ సభ్యుడు మంద సత్యానందం సోమవారం రాత్రి బోనకల్ ఫ్లైఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న విజన్ ఆంధ్ర వ్యవస్థాపకులు జక్కుల నరేందర్ ఆంధ్ర--తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్‌చార్జి పర్చగాని రామకృష్ణ మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విజన్ ఆంధ్ర కుటుంబం తరఫున మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దహన సంస్కారాల నిర్వహణ కోసం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంద సత్యానందం సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో సంస్థ తరఫున అవకాశం ఉన్న మేరకు కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్‌చార్జి పర్చగాని రామకృష్ణ హామీ ఇచ్చారు. విజన్ ఆంధ్ర కుటుంబ సభ్యుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల నాగేశ్వరరావు ఖమ్మం, దామళ్ళ అశోక్ ముదిగొండ, మునిగంటి రవీందర్ వైరా, నరసింహారావు చింతకాని ,కొత్తగూడెం బ్యూరో ఉమా ఉమాకాంత్,వెంకట్ భద్రాచలం, ఎస్.కె.ముజాఫర్ బూర్గంపహాడ్, మార్క్ జూలూరుపాడు, శ్రీనివాస్ కొత్తగూడెం తదితరులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన

- హాజరై పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించిద వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి
- తెలంగాణ ఉ ద్యమకారుల ఫోరమ్ చైర్మన్ చీమ శ్రీనివాస్



**జమ్మికుంటఆగస్టు 04 (ప్రజావాణి)**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి 5వ రోజు కార్యక్రమానికి హాజరై పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కలిసి పోరాడిన అనేక మంది నాయకులలో ప్రత్యేక స్థానం పెద్ది ది ఈ పరామర్శ ఉద్యమ కాలం నాటి అనుబంధాలను పరస్పర గౌరవాన్ని చాటిచెప్పే సందర్భం పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకుడు నర్సంపేట నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించిన ఆయన ఉద్యమ సమయం నుండి ప్రజలతో మమేకమై పనిచేశారు జిల్లా స్థాయి ముఖ్య నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకుంటూ వారికి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారుక్లిష్ట సమయాల్లో ధైర్యంగా ఉండాలని ఉద్యమకారులంతా ఒకే కుటుంబం లాంటి వారని గుర్తుచేశారుఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కడి సంజీవరెడ్డి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీకాంత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతిరెడ్డి జ్యోతి హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఆరే రమేష్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి నీల నాగరాజు కరీంనగర్ జిల్లా కార్యకర్త కనవేణి సతీష్ రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా కార్య నాయకులు పాల్గొన్నారు.

# వర్షాకాల అప్రమత్తతపై పరిశీలన

- మున్సిపల్ చైర్మన్ మల్లయ్య




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 4:**వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి మున్సిపాలిటీ 21వ వార్డులో పారిశుద్ధ్య పనులు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు,ఖాళీ స్థలాలను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు నివసించవద్దని సూచించారు. అలాగే ఖాళీ స్థలాల యజమానులు తమ ప్లాట్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దోమల వ్యాప్తి నివారణ కోసం నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగా పాలనపై సిపిఐ సమరశంఖం

- 12 ఏళ్ల మోడీ పాలనలో దేశం శూన్యం..
- 'సూపర్ సిక్స్' హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

**అనంతపురం (రూరల్), ఆగస్టు 4 ప్రజా వాణి** దేశంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను, ముఖ్యంగా యువతను ఘోరంగా దగా చేస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామక్రిష్ణ ధ్వజమెత్తారు. సిపిఐ చేపట్టిన 'ఇంటింటా ప్రచార జాతా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రూరల్ మండల కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో సోమలదొడ్డి గ్రామంలో ప్రజా సమస్యల సేకరణ, కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజల వద్దకే వెళ్లి వారి ఇబ్బందులను, క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి 12 సంవత్సరాలు గడిచినా దేశంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఏటా రెండు లక్షల (కోట్ల) ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ, నిరుద్యోగులను పూర్తిగా విస్మరించారన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ వరుసగా ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దులకు కారణమవుతున్నారని, దీంతో తీవ్ర




మానసిక వేదనకు గురై అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నెరవేరని నిరుద్యోగ భృతి -- అప్పుల ఊబిలో రాష్ట్రం:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నాయకులు మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు ప్రతినెల ?3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ హామీ ఇచ్చి యువత ఓట్లతో గద్దెనెక్కారని, కానీ ఇప్పటివరకు నిరుద్యోగ భృతి కింద ఒక్క రూపాయి కూడా ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రతి ఏటా నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు దాన్ని పూర్తిగా పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఇప్పటికే సుమారు ?15 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, "సూపర్ సిక్స్" సహా ఏ ఒక్క హామీనీ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

ఉపాధి హామీ నిర్వీర్యం -- కరువు జిల్లాగా ప్రకటించాలి:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 'శ్రీరామ్‌జీ పథకం'గా మార్చి పేదల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తున్నారని, కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే ఈ యత్నం చేస్తున్నారని విమర్శించారు. అలాగే వర్షాభావం, ఎల్-నినో ప్రభావం వల్ల అనంతపురం జిల్లాలో వేరుశనగ, కంది, ఆముదం పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. తక్షణమే అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, బాధితులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాల వైఫల్యాలపై ఉద్యమ బాట పడుతున్నట్లు ఈ నెల 17న అనంతపురం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజల తరలిరావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే భారీ నిరసన పోరాటంలో గ్రామీణ ప్రజలు, రైతులు, కూలీలు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పి రూరల్ మండల కార్యదర్శి నరేష్, నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనుంజయ, శాఖ కార్యదర్శులు రెడ్డప్ప గోవిందు నరేంద్ర నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం (రావే) ఎంతో ముఖ్యం

**(ప్రజావాణి 4 ఆగస్టు 2026 గరిడేపల్లి మండలం)** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే ) లో భాగంగా ×ువీ యూనివర్సిటీ, మధ్యప్రదేశ్ కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థి విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (గ్రా=భా) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు.గడ్డిపల్లి సొసైటీ నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రమ్, పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న యాజమాన్య పద్ధతులు మొదలగు విధానాల అంశాలపై,పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు




అవగాహనా కలిపించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడ లు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచిదిగుబడు లు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మాశెట్టి శ్రీహరి నాగలక్ష్మి, ఉప్ప సర్పంచ్ షేక్




గులాం, కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, పి అక్షిత్ సాయి, ఏ కిరణ్, ఎష్ట్ర నరేష్, ఎన్ సుగంధి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ కంప్యూటర్ ఏ నరేష్, రైతులు బట్టు సైదయ్య, బట్టిపల్లి నాగయ్య, అంజయ్య, శ్రీనివాస్, ఆకుల సందీప్, సాయిదమ్మ, వీరస్వామి, శిరీష, లక్ష్మీ, సాయిరాం, రమణ, ఆరోబిందో స్కూల్ ప్రిన్సిపల్ గోవర్ధన్ మరియు టీచర్లు, మరియు విద్యార్థి విద్యార్థినులు నాగరాజు, యశ్వంత్ సాయి, వైష్ణవి, పవిత్ర, మౌనిక పాల్గొన్నారు.ఫోటో : గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా అవగాహనా కలిపిస్తున్న వ్యవసాయ డిగ్రీ విద్యార్థి విద్యార్థినులు మరియు కె.వి.కె శాస్త్రవేత్తలు.

# పరిమళ కాలని వాసులకుసమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రత్యేక వైద్య శిబిరం

- డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్

**జమ్మికుంట ఆగస్టు 4 (ప్రజావాణి):**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీ పరిధిలో ని పరిమళ కాలనీవాసులకు ప్రత్యేక వైద్య శిబిరం (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగిందిఈ క్యాంపులో లెప్రసీ విభాగంఐ సి టి సి విభాగంఎన్ టి ఈ పి విభాగం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొని హెచ్ఐవిహెపటైటిస్ బి సిఫిలిస్ టీ బి బి పి షుగరు వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ శిబిరాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియాడెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల



గురించి వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది.లెప్రసీ తో బాధపడుతున్న వ్యక్తులు వాడుతున్న మందులు వారి జీవన స్థితిగతులను పరిశీలించడం జరిగిందిలెప్రసీతో బాధపడుతున్న వ్యక్తులకు పాదరక్షలు పంపిణీ చేయడం జరిగింది,బీపీ,షుగర్ మందులు ప్రైవేట్ మందులు వాడేవారు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని వారికి వివరించారుఅనుకోకుండా



ఎవరైనా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని వారికి వివరించారుఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ కార్తీక్, డిపిఎంవోస్ కృపలాదేవి ప్రకాష్ రావు,సి హెచ్ ఓ సదానందం,హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ ఏఎన్ఎంలు మనీ రజితఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్ ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీంటీబీ స్క్రీనింగ్ శ్రీనివాస్ మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం-

- ఆగస్టు 17 యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం
- జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ పిలుపు

**అనంతపురం, ఆగస్టు 4 ప్రజా వాణి** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం యూనియన్ డెబ్బై ఏళ్లుగా పోరాడుతూ వచ్చిందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎ.పి.యు. డబ్ల్యూ.జే.) అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్ట్ 17న యూనియన్ 70 వ ఆవిర్భావ దినోత్సవం జిల్లాలో అన్ని నియోజకవర్గ, మండల



కేంద్రాల్లో వివిధ రూపాల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఆగస్ట్ 30 వ తేదీ లోపు జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని, ఆ తర్వాత జిల్లా మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో అనంతపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ ఆయూఫ్ మాట్లాడుతూ యూనియన్ సంస్థగతంగా బలోపేతం కావడానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టు సంక్షేమం హక్కుల సాధన కోసం ఏపీయూడబ్ల్యుజే 70 ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు యూనియన్ సభ్యులందరూ భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో ఐజేయూ సభ్యులు సనప రామకృష్ణ, ఐజేయు మాజీ సభ్యులు ప్రభాకర్ నాయుడు, మార్కండేయులు, జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పూలశెట్టి చలపతి, జిల్లా ట్రెజరర్ చౌడప్ప, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్రనాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు భూమి రెడ్డి, బాల రంగారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది తల్లి పాల ప్రాముఖ్యత పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి.

- డి.ఎల్.ఏ.టీ.ఓ .(అడిషనల్ డి యం ఎచ్ ఓ.) డాక్టర్ జయలక్ష్మి



**అనంత పురం ఆగస్టు 04 ప్రజా వాణి** :వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో డా. జయలక్ష్మి పాల్గొన్నారు,ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ ప్రధానంగా ఈ రోజు థీమ్ యుక్త వయస్సు లో రక్త హీనత నివారణ అన్న అంశం మీద వైద్య సిబ్బంది తీసుకోవలసిన చర్యలు పట్ల అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ఈ రోజు అజండా అంశం ""ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ""సందర్భంగా తల్లి పాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు అలాగే కుష్టు వ్యాధి ,టీబీ నివారణ,మరియు ఎచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ అంశాలు పై సవివరంగా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కొనకొండ్ల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వివిధ వ్యాధుల నివారణ విధానాలు గురించి అవగాహన కల్పించారు మరియు కుష్టు వ్యాధి పట్ల మంచి అవగాహన కలిగి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రోస్సాకంగా సర్టిఫికెట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ నాగన్న, ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురుప్రసాద్, లక్ష్మీదేవి,యం పి ఎచ్ ఈ ఓ కుమార్ స్వామి, సుశీలమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కొనకొండ్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జీడిగడ్డ తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**చెన్నారావుపేట ఆగస్టు 04 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ శివారు జీడిగడ్డ తండా అంగన్వాడీ కేంద్రంలో టీచర్ సరోజన ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ..



బిడ్డ పుట్టిన గంటలోనే ముర్రుపాలు పట్టించాలని, ఇవి బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. గర్భిణులు ఆకుకూరలు, పండ్లు, పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అశోక్, ఆయా కమలమ్మ, గ్రామ పెద్దలు లక్ష్మి, తార్కీ, బాలింతలు శివాని, లైలా, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు... పసికందుకు తొలి రక్షణ కవచం: సర్పంచ్ మెడబోయిన రజిత





**చెన్నారావుపేట ఆగస్టు 4 ప్రజావాణి** నవజాత శిశువులకు తల్లిపాలే అమృతాహారమని, పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు పసికందుకు మొదటి వ్యాక్సిన్‌లా రక్షణ కవచంగా నిలుస్తాయని లింగగిరి సర్పంచ్ మెడబోయిన రజిత పేర్కొన్నారు. చెన్నారావుపేట మండలం లింగగిరి-1 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ముర్రు పాలలోని పోషకాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి వారి ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారంగా గుడ్లు, బాలమృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఇసంపెల్లి మమత, అంగన్వాడీ టీచర్ ఇసంపెల్లి పుల్లమ్మ, ఆయా కడగండ్ల పద్మ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**ప్రజావాణి, ఇల్లంతకుంట** కందికట్కూర్ సెక్టార్ పరిధిలోని తాళ్ళపల్లి, పత్తికుంటపల్లె, నర్సక్కపేట గ్రామాల అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవజాత శిశువులకు ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలే ఉత్తమ ఆహారమని, ప్రతి తల్లి తప్పనిసరిగా శిశువుకు తల్లిపాలు అందించాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో తాళ్ళపల్లి సర్పంచ్ సింగిరెడ్డి రచన వెంకటరాంరెడ్డి, పత్తికుంటపల్లె సర్పంచ్ జుట్టు శేఖర్, నర్సక్కపేట సర్పంచ్ బెంద్రం శంకరమ్మ, సూపర్‌వైజర్ సూర్యకళ, అంగన్వాడి టీచర్లు లత, వనజ, కరుణ, రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు, చంటి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# చిగురు మామిడిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సమావేశం

- నూతన కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి మంద రాజు మాదిగ



**ప్రజావాణి చిగురుమామిడి ఆగస్టు 4** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణం, సామాజిక--రాజకీయ--ఆర్థిక అసమానతల నిర్మూలన లక్ష్యంగా చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు నూతన కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయులు ఆశయాల సాధనే ఉద్యమ లక్ష్యమని, జాతి బిడ్డల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు.మండల ఇన్‌చార్జి కాత మల్లన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రుద్రవరం రామచంద్రం మాదిగ, తునికి వసంత మాదిగ, ఎడెల్లి సంపత్ మాదిగ, బోయిని శ్రీనివాస్ మాదిగ, జిల్లాల సదయ్య మాదిగ, మేకల పరుశురాం మాదిగ, బొట్ల దేవదాసు మాదిగ, మహంకాళి అంజయ్య మాదిగ, బెజ్జంకి అంజయ్య మాదిగ, మంద వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మూలవాగు ప్రాజెక్టు కట్టకు మళ్ళీ పొంచి ఉన్న ప్రమాదం

- ఎడమ కాలువ వద్ద మళ్ళీ పెద్ద బుంగం
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు, రైతుల ఆగ్రహం



**ప్రజావాణి కోనరావుపేట 4 ఆగష్టు 2026** :కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు ఎడమ కాలువ కట్టకు మళ్ళీ ప్రమాదం పొంచి ఉంది. కట్ట వద్ద మళ్ళీ పెద్ద బుంగ పడటంతో స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గత వారం రోజుల క్రితమే ఎడమ కాలువ తూము వద్ద అనుకోకుండా బుంగ పడటంతో నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బందితో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. అయితే మరమ్మతుల అనంతరం కట్ట పరిస్థితి ఎలా ఉంది, నీటిమట్టం పెరిగితే ఆ పనులు తట్టుకుంటాయా లేదా, చుట్టుపక్కల మట్టి లూజుగా ఉందా అనే విషయాలను అధికారులు కనీసం పరిశీలించకపోవడం గమనార్హం. మండలంలో సుమారు 3,000 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పట్ల అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక నాయకులు ప్రమాద స్థలానికి చేరుకుని, కట్ట పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులు మరియు జిల్లా కలెక్టర్‌కు తక్షణమే సమాచారం అందించారు. సుమారు 50 ఏళ్ల చరిత్ర కలిగిన నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని, అలాంటి కీలక ప్రాజెక్టు పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల అలసత్వం వల్ల ప్రాజెక్టు కట్ట తెగే ప్రమాదం ఉందని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత ప్రతిపాదికన మరమ్మతు చర్యలు చేపట్టాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# రాష్ట్రాలు వేరైనా... గౌడన్నల గుండెలు ఒక్కటే!

- ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ గీతబంధు సేవా ట్రస్ట్ చేయూత.
- సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవతో రెండు కుటుంబాలకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం.







**కేసముద్రం ఆగష్టు 04, ప్రజావాణి.** రాష్ట్రాల సరిహద్దులు వేరు కావొచ్చు... కానీ గీత కార్మికుల కష్టాలు, గౌడన్నల ఆత్మీయతకు హద్దులు లేవని గీతబంధు సేవా ట్రస్ట్ మరోసారి నిరూపించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గీతబంధు సేవా ట్రస్ట్, కేసముద్రం మండలంలోని ప్రమాద బాధిత గీత కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది. కల్వల గ్రామానికి చెందిన మల్లేశం గీత వృత్తి నిర్వహిస్తుండగా తాడిచెట్టుపై నుంచి జారిపడి మృతి చెందగా, విలేజ్ కేసముద్రానికి చెందిన ఉట్కూరి శ్రీనివాస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పది రోజుల పాటు చికిత్స పొందినా ప్రాణాలు దక్కలేదు. కుటుంబ పెద్దలను కోల్పోయిన ఈ రెండు కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి.

సీఐ చొరవ... ట్రస్ట్ స్పందన

బాధిత కుటుంబాల దుస్థితిని గుర్తించిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీఐ బుర్ర సురేష్ గౌడ్ ఈ విషయాన్ని గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు కేసముద్రానికి చేరుకుని రెండు కుటుంబాలకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవను ప్రత్యేకంగా అభినందించారు.

గీతన్నకు ఎక్కడ ఆపద వచ్చినా మా ట్రస్ట్ అండగా ఉంటుంది.

ఈ సందర్భంగా గీతబంధు సేవా ట్రస్ట్ కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ, గీత కార్మికులు ఏ రాష్ట్రంలో ఉన్నా ప్రమాదాలు,అనారోగ్యం లేదా ఇతర కష్టాలు ఎదురైతే తమ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, శాశ్వతంగా పని చేసే సామర్థ్యాన్ని కోల్పోయిన గీత కార్మికులకు ఆర్థిక చేయూత అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక గౌడ సంఘం నాయకులు కన్నె కన్నయ్య గౌడ్, మోడం రవీందర్ గౌడ్, రాడం వెంకన్న గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి కేసముద్రంలోని బాధిత కుటుంబాలకు చేయూత అందించడం గౌడన్నల ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు. ఎలాంటి స్వార్థం లేకుండా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం సమాజానికి ఆదర్శమన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గీతబంధు సేవా ట్రస్ట్ కార్యదర్శి సింహాచలంను స్థానిక గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గీత కార్మికుల సంక్షేమానికి ట్రస్ట్ చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు జోగు డాంగయ్య గౌడ్, బండారి విజేందర్ గౌడ్, చింతనూరి వెంకన్న గౌడ్, గండి శ్రీనివాస్ గౌడ్, పబ్బతి సారంగపాణి, బండారి గోపి గౌడ్, ఓరుగంటి వెంకన్న, పోడేటి దినేష్ గౌడ్, రాడేం శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి రాజు గౌడ్, బండారు గోపిచందర్, బండారు రాజు గౌడ్, బండారు శ్రవణ్ గౌడ్, పబ్బతి సత్యనారాయణ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు, గీతబంధు సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నియామకం



**ప్రజావాణి కోనరావుపేట 4 ఆగష్టు 2026:** కోడరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ పర్యవేక్షణలో,అధ్యక్షులుగా బొల్లె ప్రకాష్,ఉపాధ్యక్షులు తోటకర్ల శాంతికుమార్ బొల్లె మార్క్, కార్యదర్శి బోల్లె ఇసాక్ సంయుక్త కార్యదర్శి గా తైదుల రాజయ్య, శ్రీనివాస్ , సభ్యులుగా తాటాకర్ల చంద్రమౌళి , స్వామి, చంద్రయ్య లను నియమించరు,ఈ సందర్భంగా మండల బాధ్యులు యెలగందుల బిక్షపతి,కొమ్ము రాజశేఖర్ మాదిగ, మాట్లాడుతూ,ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలనే మనం అత్యంత పేదలుగా మిగిలిపోయామని, వేల సంవత్సరాల నుంచి అనుచివేతకు గురిచేసిన కుల వ్యవస్థను కూకటివేలతో కూల్చివేయాలని అన్నారు. దోపిడి వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం గౌతమ బుద్ధుడు నుండి సంత్ రవిదాసుల ఆశయాల సిద్ధికై వారి అడుగుజాడల్లో తమ జీవితాలను వెచ్చించిన పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్, కాన్షిరామ్ ల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు ముందుకు సాగాలని అన్నారు.మాదిగలే కాకుండా పేదరికంలో ఉన్న అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు మనమే ఉద్యమించాలని, రాజకీయ చైతన్యాన్ని, స్పృహను విడువకుండా కలిసొచ్చే సామాజిక శక్తులను కలుపుకొని పీడత వర్గాల విముక్తి కోసం కొత్త పందాలో ముందుకు సాగాలని, బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్తాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో కోనరావుపేట మండలం కేంద్రంలో ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం

- గ్రామసర్పంచ్ చొప్పరిసారమ్మసారయ్య
- బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బుసులోచన
- బ్రాలవికాస కోఆర్డినేటర్లు కె సుమలత ఏ స్వాతి ఆసియా





**జమ్మికుంట ఆగస్టు 4 (ప్రజావాణి)** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ పేర్కొన్నట్లుగా గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే గ్రామంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బుసులోచనఅన్నారు మంగళవారం వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఆదర్శ గ్రామంఆవశ్యకత అంశంపై మినీ గ్రామసభ నిర్వహించారుఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి సమిష్టి నిర్ణయాలు ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమెపేర్కొన్నారుగ్రామసర్పంచ్ చొప్పరిసారమ్మసారయ్య మాట్లాడుతూబాలవికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగాఎంపికచేయడంసువర్ణావకాశమని అన్నారుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె సుమలత ఏ స్వాతి ఆసియా గ్రామ ఉపసర్పంచ్ మడ్డి మహేష్ కారోబార్ పల్లెర్ల మహేష్ పంచాయతీ కార్యదర్శి నవీన్ వార్డు సభ్యులు సాయి కిరణ్ ధనలక్ష్మి సతీష్ ప్రవీణ్ టోనీ రాజు వెంకటస్వామి సుజాత కృష్ణవేణి అనూష ఆశా వర్కర్లు సీఏలు అంగన్వాడీ టీచర్లు యువజన నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నూతన శక్తులతో ఎమ్మార్పీఎస్ బలోపేతం

- బీర్కూర్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక
- ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ



32 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం, వర్గీకరణ సాధన,అనేక సామాజిక అంశాలపై పోరాటం అనంతరం నూతన శక్తులతో ఉద్యమాన్ని బలోపేతం చేద్దామని ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ మాదిగ ఉద్యమ శ్రేణులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం ఎంఆర్పీయస్ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ మాదిగల ఉద్యమం చేస్తూనే మానవతా ఉద్యమం గా మారిందని, అనేక సామాజిక అంశాలపై ఉద్యమాలు చేసి విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, గుండె జబ్బు పిల్లల ఉద్యమం ద్వారా 'ఆరోగ్య శ్రీ 'సాధన, వికలాంగుల మరియు వృద్ధులు వితంతువుల పెన్షన్ పెంపు,ఉద్యోగుల ప్రమోషన్లో రిజర్వేషన్ సాధన రేషన్ బియ్యం పెంపు లాంటివి మచ్చు కు కొన్ని మాత్రమేనని అన్నారు. సామాజిక బాధ్యత గా మరిన్ని పోరాటాలు చేసి విజయాలు సాధించడానికి యువతరం, నూతన శక్తులతో బలోపేతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునః నిర్మాణం జరుగుతుందని తెలియ జేశారు. అన్ని మండలాలు, జిల్లా స్థాయిలో కమిటీల నూతన నిర్మాణాలలో నవతరం, విద్యావంతులైన యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఎంఆర్పీయస్ మండల నూతన అధ్యక్షుడిగా.....

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బీర్కూర్ మండల అధ్యక్షుడిగా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మెక్క రమేష్, ప్రధానకార్యదర్శిగా చించోలి గ్రామానికి చెందిన బసొల్ల కుమార్, కోశాధికారిగా బీర్కూర్ కు చెందిన నాని బాబు లను అదేవిధంగా సలహాదారులుగా రాంసాని భూమయ్య (బీర్కూర్), బోయి పెద్ద లాలయ్య (బరంగ్ ఏడ్గి), బసొల్ల శ్రీనివాస్ (చించోలి గ్రామ సర్పంచ్), మేత్రి చిన్న గంగారాం (అన్నారం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ ప్రతినిధులు కాదేపురం గంగన్న, నాయకులు పెద్దబూరి గంగారాం, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలు మావురం శ్రీకాంత్, బోయి చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ కుమ్మరిగూడెం 6వ వార్డు ఎస్సీ కాలనీలో ఆషాడ మాస బోనాల పండుగ సంబరాలు.





**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 04 (అందోల్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ కుమ్మరిగూడెంలో 6వ వార్డు ఎస్సీ కాలనీలో అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు పోతురాజుల విన్యాసాలు పోచమ్మ గుడి వద్దకు బోనాలు చేరి భక్తులు మొక్కుని అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సీరియస్ గా తీసుకోని పనిచేయాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 04 (మన సమగ్ర ప్రజావాణి)** సమగ్ర ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో మరింత సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ నేతలతో వరుస సమీక్షలు జరుపుతున్న ఆయన సోమవారం 'ఏ' బ్లాక్ నేతలతో సమావేశం కాగా మంగళవారం 'బీ' బ్లాక్ నాయకులతో సమీక్ష నిర్వహించారు. 'బీ' బ్లాక్ పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్కయంజాల్, తొర్రూర్, పెద్దఅంబర్ పేట్, కుంట్లూర్ డివిజన్లకు చెందిన బీఎల్ఏలు, సూపర్ వైజర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో తొర్రూర్ లోని క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఎస్ఐఆర్ గడువు పొడిగింపు నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన కసరత్తు, ఫలితాలు, క్షేత్రస్థాయి వాస్తవాలను చర్చించారు. ఎస్ఐఆర్ పై పీసీసీ ప్రత్యేకంగా నియమించిన చైతన్యతో కలిసి ఎమ్మెల్యే పలుసూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలు, బడుగు, బలహీనవర్గాల ఓట్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించారు. పార్టీ ఓటర్లను కాపాడటంలో విఫలమైతే ఏ హోదాలో ఉన్నవారిపైనైనా సరే చర్యలకు పార్టీ అధిష్ఠానం హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో ఎక్కడ కూడా నిర్లక్ష్యధోరణి ప్రదర్శించవద్దని చెప్పారు. కిందిస్థాయి వరకు అందరూ ఓట్లు కాపాడుకోవడంపైనే దృష్టి సారించాలని తెలిపారు. ఓటర్లతో సమన్వయం చేసుకొని గడువులోగా ప్రక్రియ పారదర్శకంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ కోసం బూత్ లెవెల్ అధికారులకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. బి ఎల్ ఏ లు బూతుల వారీగా సమన్వయం చేసుకొని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సాగాలని సూచించారు. ?కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో వైభవంగా ఎల్లమ్మ బోనాలు..

- సాంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చిన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల, ఆగస్టు 4 (ప్రజావాణి):** గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పండుగలను వైభవంగా నిర్వహించు కోవాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గుమ్మడిదల పురపాలక కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి.గ్రామ దేవాలయ కమిటీ, గ్రామ పెద్దలు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో శివసత్తుల సిగాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్ల ఊరేగింపు గ్రామ బొడ్డురాయి నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ వీధులు భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని తలపించాయి.గ్రామీణ సంప్రదాయాలను ప్రోత్సహించే ఉద్దేశంతో సిజిఆర్ ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లకు నగదు బహుమతులు అందజేశారు. పొచుగారి పెంటారెడ్డి మోహన్ రెడ్డి ఎడ్లబండికి ప్రథమ బహుమతిగా రూ.15,000, కురుమ సంఘం ఎడ్లబండికి ద్వితీయ బహుమతిగా రూ.10,000 ప్రదానం చేశారు. ఊరేగింపులో పాల్గొన్న మిగతా అన్ని ఎడ్లబండ్లకు రూ.5,000 చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు. తహసీల్దార్ పరమేశం, ఎస్సై అరుణ్ కుమార్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానంద రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**అనంత పురం ఆగస్టు 04; నేటి ప్రజా వాణి** :మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పుట్లూరు మండలం కంది కాపుల, పుట్లూరు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల పౌష్టికాహారం పై అక్కడే ఉన్న తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బాలింతలతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులు ఇస్తున్నారా అని ఆరా తీశారు. వాటికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పంపిణి చేయాలని అధికారులను ఆదేశించారు. పిల్లల బరువు స్వయంగా చూసి యాప్ నందు నమోదు ప్రక్రియ పరిశీలించారు. అలాగే పిల్లలతో కాసేపు ముచ్చటిస్తూ పిల్లలకు ఆట పాటలతో బడి బాగా ఉందా అని, టీచర్ బాగా చూసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడి టీచర్ తో మాట్లాడుతూ బరువు తక్కువ పిల్లలపై, ఎత్తు తక్కువ గల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టీ వారికి పౌష్టికాహారం అందించడం, పిల్లలు, గర్భిణి స్త్రీలలో రక్తహీనత లేకుండా ఉండేలా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా చర్యలు తీసుకుని యాప్ నందు వివరాలు నమోదు చేయాలని, యాప్ లో నమోదు చేసిన వివరాలు వాస్తవికంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలమ్మ, ఎంపిడిఓ అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఆగస్ట్15 డెడ్లైన్

- ఆలస్యం చేస్తే సిలండర్ సరఫరాలో ఇబ్బందులు
- నకిలీ,డబుల్ కనెక్షన్లను అరికట్టడానికి ఈ కేవైసీ
- అర్హులైన లబ్ధిదారులకే నేరుగా ఖాతాల్లో సబ్సిడీ డబ్బులు చేరేలా చూడడం
- భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దోభ్లే సాహిల్ పురుషోత్తం



**ప్రజావాణి శాయంపేట:** గ్యాస్ సబ్సిడీ, సరఫరా సంబంధిత సేవలు నిరంతరంగా కొనసాగాలంటే గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా తమ ఈ-- కేవైసీ పూర్తి చేసుకోవాలని గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దోభ్లే సాహిల్ పురుషోత్తం సూచించారు. అందుకు ఈ ఆగస్ట్ 15 తేదితో ముగుస్తుందన్నారు. శాయంపేటమండల కేంద్రంలోని ఆదిరెడ్డి భారత్ గ్యాస్ ఏజెన్సీలో మంగళవారం భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దోభ్లే సాహిల్ పురుషోత్తం ఈకేవైసీలపై రిపోర్టును పరిశీలించారు. ఎంత మేర కేవైసీ చేసుకున్నారు. ఇంకా ఎంత పెండింగ్ ఉంది అనేదానిపై ఆరా తీసారు. కేవైసీ చేయించుకోని వారికి ఎట్టి పరిస్థితుల్లో సిలండర్లు డెలవరీ చేయద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది గ్యాస్ కనెక్షన్లు నకిలీ పేర్లతో, లేదా మరణించిన వారి పేర్లతో చెలామణి అవుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఒకే కుటుంబంలో బహుళ కనెక్షన్లు ఉండటం, డొమెస్టిక్ గ్యాస్‌ను కమర్షియల్ అవసరాలకు మళ్లించడం వంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ-కేవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచిస్తుందన్నారు. దీనిద్వారా అర్హులైన నిజమైన లబ్ధిదారుల ఖాతాల్లోనే సబ్సిడీ జమ అయ్యేలా చూడొచ్చని భావిస్తోంది. ముఖ్యంగా పీఎం ఉజ్వల యోజన లబ్ధిదారులకు ఇది అత్యంత కీలకం. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న వినియోగదారులందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు స్పష్టం చేశాయన్నారు. గడువులోగా కేవైసీ పూర్తి చేయకపోతే సబ్సిడీ ఆగిపోయే ప్రమాదంతో పాటు కనెక్షన్ తాత్కాలికంగా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. పీఎం ఉజ్వల యోజన లబ్ధిదారులతో పాటు సాధారణ ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ ఈ కేవైసీని అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఒకే పేరు మీద ఉన్న నకిలీ,డబుల్ కనెక్షన్లను అరికట్టడడంతో పాటు అర్హులైన నిజమైన లబ్ధిదారులకే నేరుగా ఖాతాల్లో సబ్సిడీ డబ్బులు చేరేలా చూడటానికి ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ-కేవైసీ అంటే గ్యాస్ ఏజెన్సీల ముందు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు చమురు సంస్థలు ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయన్నారు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఆయా గ్యాస్ కంపెనీల అధికారిక యాప్‌లను వినియోగించుకుని కేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు. భారత్ గ్యాస్ కస్టమర్లు హలో బీపీసీఎల్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆధార్ ఫేస్ ఆర్ డి యాప్‌ను కూడా ఇన్‌స్టాల్ చేసుకుని, ఫేస్ అథెంటికేషన్ ద్వారా నిమిషాల్లో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు. స్మార్ట్‌ఫోన్ లేని వారు, లేదా యాప్స్ వాడటం రాని వారు నేరుగా తమ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి బయోమెట్రిక్ (వేలిముద్ర) ద్వారా పూర్తి చేయవచ్చు. వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, గ్యాస్ కనెక్షన్ పాస్ బుక్, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ తీసుకెళ్లాలి అన్నారు. అంతేకాకుండా సిలిండర్ డెలివరీ చేసే బాయ్స్ వద్ద ఉండే ప్రత్యేక యాప్ ద్వారా కూడా ఇంటి వద్దే ఈ-కేవైసీని ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చన్నారు. అనంతరం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దుంపల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ..కస్టమర్లు కేవైసీ చేసుకునేందుకు చివరి నిమిషం వరకు వేచి చూడద్దన్నారు. రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున వెంటనే మీ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలని సూచించారు. గడువు సమీపిస్తున్న కొద్దీ సర్వర్ల మీద ఒత్తిడి పెరిగి సైట్లు క్రాష్ అయ్యే అవకాశాలు, ఏజెన్సీల వద్ద రద్దీ పెరిగే అవకాశాలు ఉంటాయి. కాబట్టి 15వ తేదీ వరకు వేచి చూడకుండా, వీలైనంత త్వరగా ఈ-కేవైసీని పూర్తి చేసి సబ్సిడీ ఆగిపోయే ముప్పును తప్పించుకోవాలని సూచించారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంధ్యాల జయంతి వేడుకలు



**తొర్రూరుఆగస్టు 4(ప్రజావాణి)**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జంధ్యాల పాపయ్య శాస్త్రి (కరుణశ్రీ) జయంతి వేడుకలు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రముఖ కవి, సాహితీవేత్త జంధ్యాల పాపయ్య శాస్త్రి (కరుణశ్రీ) జయంతి వేడుకలను తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు జంధ్యాల పాపయ్య శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాములుగారు మాట్లాడుతూ, కరుణశ్రీ తన మానవతా దృక్పథంతో, ప్రకృతి ప్రేమతో, దేశభక్తి భావాలతో తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సరళమైన, హృద్యమైన కవిత్వం ద్వారా మానవీయ విలువలను సమాజానికి అందించిన మహోన్నత కవి అని పేర్కొన్నారు. మచ్చుకు కరుణశ్రీ గారి కొన్ని పద్యాలను సభలో వినిపించారు.తెలుగు భాష సౌందర్యాన్ని తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేసిన కరుణశ్రీ సాహిత్యం నేటి యువతకు కూడా ఆదర్శప్రాయమని తెలిపారు. విద్యార్థులు మాతృభాషపై అభిమానం పెంపొందించుకోవడంతో పాటు, మంచి సాహిత్యాన్ని చదివే అలవాటు చేసుకుని వ్యక్తిత్వ వికాసాన్ని సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు డా. ఎన్. కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ ు రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా.వి. శాంతి కుమార్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు డా ఆర్. సునిల్ జంధ్యాల పాపయ్య శాస్త్రి సాహిత్య విశిష్టత, తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా జి.సుజాత, డా డి. పార్వతి, ఎస్. శ్రీనివాస్, ఎల్. వాల్య, డాక్టర్ టి. వెంకన్న, డాక్టర్ టి. శారద, డాక్టర్ జి. విజయ్, డాక్టర్ ఎస్. రాధిక, డా.కె.రజిత, సోమేశ్వర్, నగేష్ బాబు, రాజేష్, దుర్గ భవానీ, షహనాజ్, ఎల్లయ్య, వెన్నెల నాన్-టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాయంపేట రైతు వేదికలో వాతావరణ మార్పులు ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు




**ప్రజావాణి శాయంపేట :**మండలంలో రైతు వేదికలో రైతులకు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఆలస్యంగా విత్తుటకు అనువైన పంటల ఎంపిక, సమగ్ర సాగు యాజమాన్య పద్ధతులు మరియు ప్రమాద నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీఆర్‌వీకే ప్రధాన శాస్త్రవేత్త ఈ నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షపాతం పంపిణీ, ఉష్ణోగ్రతల్లో గణనీయమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని, ఫలితంగా పంటల విత్తన సమయం మారుతున్నదని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు సూక్ష్మ సేద్య పద్ధతులు మైక్రో ఇరిగేషన్ అవలంబించాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని అవసరమైన మేరకే పరిమితం చేసి, సమతుల్య పోషక యాజమాన్యాన్ని పాటించాలని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో ఆలస్యంగా విత్తే పరిస్థితుల్లో పప్పుధాన్య పంటలను సాగు చేయడం ద్వారా ఆశించిన మొక్కల సాంద్రతను సాధించి మెరుగైన దిగుబడులు పొందవచ్చని వివరించారు. అలాగే నానో ఎరువుల వినియోగం వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు లీచింగ్ వాష్పీభవనం ద్వారా జరిగే పోషక నష్టాలు తగ్గుతాయని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్య పరిరక్షణ, సేంద్రియ పదార్థాల వినియోగం, వర్షపు నీటి సంరక్షణ వంటి వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు.ఈ సందర్భంగా పరకాల వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా లిసమీకృత వ్యవసాయ విధానం పంటల వైవిధ్యీకరణ మరియు బహుళ పంటల సాగు విధానాలను అనుసరించడం ద్వారా వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు మరియు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల కలిగే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకం, ఉద్యాన పంటల సాగు వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలు రైతుల ఆదాయాన్ని స్థిరపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మార్క ప్రియదర్శిని వ్యవసాయ విస్తరణ అధికారులు అన్వేష్, సానియా, అక్షర, ఆత్మ బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులు బొద్దుల మొగిలి, దుదిపాల నర్సింహారెడ్డి, గంగడి సుధాకర్ రెడ్డి, బాబు కొమురయ్య, బొమ్మకంటి కుమారస్వామి, గ్రామ సర్పంచులు మడికొండ ఇంద్రరాజు, స్వరూప సుధాకర్ తో పాటు మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

# బిడ్డ బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే శ్రేయస్కరం

- పాపిరెడ్డిగూడలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం





**షాద్ నగర్ ప్రజావాణిఆగస్టు 4:**ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ ముఖ్య అతిథిగా హాజరై తల్లులకు విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "డబ్బా పాలు వద్దు... తల్లి పాలు ముద్దు" అనే సందేశంతో ప్రతి శిశువుకు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంపొందించి, దగ్గు, జలుబు, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు.అలాగే తల్లిపాలు సులభంగా జీర్ణమవుతాయని, శిశువు మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, తల్లి--బిడ్డ మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని వివరించారు. ప్రతి తల్లి తన బిడ్డకు ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే అందించాలని సూచించారు.అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, భారతి ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయురాలు అరుణ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయాలు సుమతి, లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్లు, అవగాహన సందేశాల ద్వారా వివరించారు.

# తిరుపతమ్మ దేవస్థానం ఆలయ చైర్మన్ గా చుంచు రమేష్ బాబు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**పెనుగంచిప్రోలు ఆగస్టు 4 మన ప్రజావాణి :**పెనుగంచిప్రోలు గ్రామంలో ని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నాకు గ్రామంలోని వేచి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విద్యావంతులు చుంచు .రమేష్ బాబు కమిటీ నెంబర్లు పాకలపాటి అనసూయ పోలుపొంగు జ్యోత్స్న ప్రియాంక గుగులోతు రమేష్ గజ్జి పెద్ద ఆంజనేయులు ఓర్సు సూరమ్మ కర్నాటి కవిత తన్నీరు గోపీనాథ్ కల్లూరు శ్రీవాణి సరిపినేని అప్పారావు కాకులపాటి విజయలక్ష్మి శనగవరపు వెంకటేశ్వరరావు కొలిపాక హైమావతి మర్రిబోయిన తిరుపతిరావు ఈ రోజున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు.జీ.ఓ .జారీ చేసింది.ఈ సందర్భంగా తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్గా బాధ్యతలు స్వీకరించబోవు చుంచు రమేష్ బాబు . ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ గా అమ్మవారి సేవలు చేసుకోవడానికి నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఐటీ శాఖ మంత్రివర్యులు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ కి జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు తెలుగుదేశం పార్టీ రాజగోపాల్ (తాతయ్య )కి మాజీ ఎమ్మెల్సీ తొండపు జనార్దన్ కి మాజీ మంత్రివర్యులు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం కి పెనుగంచిప్రోలు మండల తెలుగుదే కి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు తెలియజేసి

# లిఫ్ట్ నిర్లక్ష్యం బలితీసుకున్న గృహిణి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భర్త ఫిర్యాదు



**చందానగర్, ఆగస్టు 4 (ప్రజావాణి న్యూస్):** చందానగర్‌లోని అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో లిఫ్ట్ ప్రమాదంలో అనసూయ (43) అనే గృహిణి మృతి చెందింది. తలకు గాయమైన బంధువును పరామర్శించేందుకు వెళ్లిన సమయంలో లిఫ్ట్‌లోకి ఎక్కుతుండగా తలుపులు పూర్తిగా మూసుకోకముందే లిఫ్ట్ పైకి కదలడంతో ఆమె లిఫ్ట్, ద్వారం మధ్య ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. లిఫ్ట్ మరమ్మత్తుల సమయంలో భద్రతా నిబంధనలు పాటించకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతురాలి భర్త ధాడి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టెక్నీషియన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు, లిఫ్ట్ నిర్వహణ సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ద

# పుట్టినరోజున హరిత హారం..

- తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటిన వనప్రేమికుడు





**చెన్నారావుపేట ఆగస్టు 04 ప్రజావాణి** అధికారుల పుట్టినరోజు వేడుకలను పర్యావరణ పరిరక్షణతో ముడిపెట్టి ఆదర్శంగా నిలిచారు అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు గ్రహీత, వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య. నెక్కొండ తహసీల్దార్ వేముల రాజ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నేరేడు, రావితో పాటు పలు పూల మొక్కలను నాటారు. స్వయంకృషితో మొక్కలను నాటి సంరక్షిస్తున్న సమ్మయ్య సేవలు అభినందనీయమని, ఆయన సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా తహసీల్దార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయిబ్ తహసీల్దార్ పల్లకొండ రవి, ఆర్ఐ హంస నరేందర్, సిబ్బంది శ్యామ్, కర్ణకంటి రాజేష్, లక్ష్మి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# తాడి చెట్టు పై నుంచి కింద పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**రేగొండ, ఆగస్టు 04 మన ప్రజావాణి:** జీవనోపాధి కోసం తాడి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి కింద పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలం కొడవటంచ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మూల చంద్ర మౌళి వృత్తిరీత్యా తాడి చెట్టు ఎక్కి కల్లు గీస్తూ జీవనం సాగిస్తున్నాడు. యథావిధిగా చెట్టు ఎక్కిన అతను కల్లు దించుతుండగా ప్రమాదవశత్తు కాలుజారి కింద పడ్డాడు. స్థానికులు వెంటనే గమనించి 108 అంబులెన్స్ ద్వారా అతన్ని హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు. నిరుపేద అయిన చంద్రమౌళి కి ప్రభుత్వం సహాయమందించి వైద్య చికిత్సలు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బిడ్డకు తల్లిపాలే అమృతం..

- ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ



**రేగొండ ఆగస్టు 4 ( మన ప్రజావాణి)** బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. మంగళవారం రేగొండ నాల్గవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిపాలు ఎంతో కీలకమని వివరించారు.బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తప్పనిసరిగా ముర్రు పాలు పట్టాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు బిడ్డను అనేక రకాల వ్యాధుల నుండి కాపాడుతాయని, ముర్రు పాలు పిల్లల జీర్ణశయాన్నీ శుభ్రపరుస్తాయని తెలిపారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నామాల రజిత, సర్పంచ్ వారణాసి మౌనిక, ఏ ఎన్ ఎం యాదలక్ష్మి, ఆయా శ్రీలత,ఆశ కార్యకర్తలు సుభద్ర,హసీనా,రజిత,స్వప్న,మహిళ సంఘం అధ్యక్షురాలు సుమలత, రజిత,వార్డు సభ్యురాలు తడుక ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి పాఠశాలకు నగదు ప్రోత్సాహకాలు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, ఆగస్టు 4 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలో నిర్వహించనున్న ఆగస్టు 15 వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మార్చ్‌పాస్ట్, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రత్యేక ప్రదర్శనలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి పాఠశాలకు రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఉత్తమ ప్రదర్శన చేసిన పాఠశాలలకు ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందజేస్తామని ప్రకటించారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, భారతీయ సంస్కృతి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, పాఠశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# మీ భర్తదే పెత్తనమా - ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని ూశ్రీజూష్ట్రు ఎబంఖ్మిఅఐ అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే - ముఖం అందంగా మెరిసిపోతుందట!

ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# భారత కార్ మార్కెట్లో సరికొత్త చరిత్ర- 4.7 లక్షల విక్రయాలు

భారత ఆటోమొబైల్ రంగానికి జులై నెల బాగా కలిసొచ్చింది. దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్ జులై 2026లో రికార్డు స్థాయి అమ్మకాలతో దూసుకెళ్లింది. ఈ ఒక్క నెలలోనే ఏకంగా 4.7 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలోని 3.5 లక్షల యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే.. ఇది సుమారు 34 శాతం వార్షిక వృద్ధిని (శ్రీ) సూచిస్తోంది. ముఖ్యంగా ఎస్‌యూవీ (ూఖఎ) మోడళ్లకు ఉన్న ఆదరణ, ఎలక్ట్రిక్ వాహనాల (జుఎ) డిమాండ్ వేగంగా పెరగడం ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.




దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఈ నెలలో సరికొత్త చరిత్ర సృష్టించింది. జులై నెలలో మారుతి సుజుకి ఏకంగా 2 లక్షలకు పైగా కార్లను విక్రయించి, కంపెనీ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది.మారుతి సుజుకి ఇండియా మార్కెటింగ్ ఉ సేల్స్ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపిన వివరాల ప్రకారం, గతేడాది జులైలో 1,80,526 యూనిట్లు అమ్ముడవగా, ఈ నెలలో కంపెనీ మొత్తం 2,41,421 యూనిట్లను విక్రయించింది. దీనిబట్టి మారుతి సుజుకి ఏకంగా 33 శాతం వార్షిక వృద్ధిని సాధించి మార్కెట్లో తన నంబర్ వన్ స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది.మారుతి సుజుకితో పాటు దేశంలోని ఇతర ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజాలు కూడా జులై 2026లో రికార్డు స్థాయి విక్రయాలతో సరికొత్త రికార్డులు సృష్టించాయి. హ్యుందాయ్, టాటా మోటార్స్, కియా, నిస్సాన్ కంపెనీల అమ్మకాల వివరాలు ఇలా ఉన్నాయి:హ్యుందాయ్ ఇండియా సంస్థ భారత్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క నెలలోనూ సాధించని విధంగా.. ఈ జులైలో అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. మొత్తం 75,360 కంటే ఎక్కువ యూనిట్లను విక్రయించి, గతేడాదితో పోలిస్తే 25.4 శాతం వృద్ధిని సాధించింది.దేశీయ అమ్మకాలు: 23.3 శాతం పెరిగి 54,210 యూనిట్లకు చేరాయి. (హ్యుందాయ్ చరిత్రలోనే ఇది బెస్ట్ జులై సేల్స్). ఎగుమతులు: 31.4 శాతం పెరిగి 21,150 యూనిట్లకు చేరాయి. (గడిచిన 100 నెలల్లో ఇవే అత్యధిక ఎగుమతులు).

టాటా మోటార్స్: 59 శాతం భారీ వృద్ధిటాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ (ఎవీూఎ) జులైలో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో కలిపి మొత్తం 63,760 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. గతేడాది ఇదే నెలలో నమోదైన 40,175 యూనిట్లతో పోలిస్తే ఇది 59 శాతం వృద్ధిని సూచిస్తుంది. టాటా మోటార్స్ దేశీయ ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 58 శాతం పెరిగి 62,611 యూనిట్లుగా నమోదయ్యాయి.

కియా ఇండియా: బెస్ట్ జులై హోల్‌సేల్ పెర్ఫార్మెన్స్కియా ఇండియా కూడా జులై నెలలో తన అత్యుత్తమ హోల్‌సేల్ (డీలర్లకు సరఫరా) పనితీరును నమోదు చేసింది. కంపెనీ సరఫరా చేసిన వాహనాల సంఖ్య ఏడాది ప్రాతిపదికన 27.4 శాతం పెరిగి 28,200 యూనిట్లకు చేరింది. అదే సమయంలో, జనవరి-జులై కాలంలో మొత్తం సరఫరా 1,91,949 యూనిట్లుగా నమోదైంది. ఇది గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 16.8 శాతం ఎక్కువ.నిస్సాన్ మోటార్ ఇండియా: దేశీయ మార్కెట్లో 218 శాతం జంప్నిస్సాన్ ఇండియా కూడా జులైలో రికార్డు స్థాయి హోల్‌సేల్ అమ్మకాలను సాధించింది. కంపెనీ మొత్తం 9,339 యూనిట్ల వాహనాలను సరఫరా చేసింది. ముఖ్యంగా దేశీయ హోల్‌సేల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 218 శాతం పెరిగి 4,518 యూనిట్లకు చేరగా, ఎగుమతులు 4,821 యూనిట్లుగా నమోదయ్యాయి.

# మైసిగండి మైసమ్మ తల్లి- ఆషాఢ మాసం బోనాల విశిష్టత ఇదే!






ఆషాఢంలో తెలంగాణ ప్రాంతంలో బోనాలు అతి పెద్ద జాతర. ఈ నెలరోజులపాటు తెలంగాణ ప్రాంతంలోని అమ్మవారి ఆలయాలన్నీ ఉత్సవ శోభతో ప్రకాశిస్తుంటాయి. బోనాలు సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రతి ఆదివారం, సోమవారం, మంగళవారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ సందర్భంగా తెలంగాణాలో అతి ప్రాచీనమైన మైసిగండి మైసమ్మ తల్లి ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### మైసిగండి ఎక్కడుంది?

మహబూబ్ నగర్ జిల్లాలోని ఆమనగల్లు మండలం, హైదరాబాద్ నుంచి కర్నూలు వెళ్లే జాతీయరహదారికి సమీపంలో మైసిగండి అనే ప్రాంతంలో మైసమ్మ తల్లి వెలసి ఉంది. అమ ్మవారు ఇక్కడ ఉన్న ఒక వేప చెట్టు కింద బురు జు గోడలో స్వయంభువుగా వెలిసిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఈ మైసమ్మ ఇక్కడ గ్రామదేవతగా పూజలందుకుంటోంది.

### ఆరాధ్య దేవత

మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు ఈ మైసమ్మ తల్లి ఆరాధ్య దేవత. కల్వకుర్తి, అచ్చంపేట, శ్రీశైలం వైపు వెళ్లే బస్సులన్నీ ఈ అమ్మవారి ఆలయం దగ్గర కొంత సమయం తప్పకుండా ఆగుతాయి. భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఈ మైసమ్మ తల్లి సృష్టి స్థితి లయకారిణి అయిన కాళికాదేవి స్వరూపంతో పూజలందుకోవడం విశేషం. ఈ మైసమ్మ తల్లిని దర్శించి, అర్చించిన వారు జీవితంలో సుఖసంతోషాలతో, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని విశ్వాసం.

### విగ్రహ ప్రతిష్టాపన

మైసమ్మ విగ్రహం ప్రతిష్ఠించక ముందు ఇక్కడ ఒక చిన్న శిలా విగ్రహం మాత్రమే ఉండేది. కొంతకాలం తర్వాత ఒక భక్తుని సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. కోట బురుజులో అమ్మవారు వెలసినప్పుడు కేవలం చిన్న శిలలో అమ్మవారి ఆకృతి మాత్రమే గోచరించేది. కాలక్రమేణా ఆలయ నిర్మాణం తర్వాత ఆలయం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడం మొదలైంది.

### ఇతర ఆలయాలు

మైసమ్మ ఆలయానికి అరకిలోమీటరు దూరంలో శివాలయం, రామాలయం, అన్నపూర్ణేశ్వరి ఆలయాలు కూడా ఉన్నాయి. ఈ దేవాలయాలు అతి ప్రాచీనమైనవి. పూర్వం గోల్కొండను పరిపాలించిన తానీషా వద్ద పనిచేసిన అక్కన్న, మాదన్నలు ఈ ఆలయాలను నిర్మించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయాలకు సమీపంలోనే ఒక కోనేరు కూడా ఉంది. ఈ ప్రాంతాలకు ఎదురుగానే మైసమ్మ వెలసి ఉన్నందున ఈ ప్రాంతానికి మైసంగండి అనే పేరు వచ్చింది.

### మత సామరస్యానికి నిదర్శనం

మైసిగండిలో వెలసిన మైసమ్మను కులమతాలకు అతీతంగా అందరూ పూజించడం మత సామరస్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఇటు హిందువులతో పాటు, ముస్లిం, క్రైస్తవులు కూడా అమ్మవారిని దర్శించి పూజించి తమ అభీష్టాలను నెరవేర్చుకుంటూ ఉంటారు.

### పూజోత్సవాలు

ప్రతి ఆది, మంగళ, గురు వారాల్లో గండి మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. జాతీయ రహదారి సమీపంలో ఉన్నందున ప్రతిరోజూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగానే ఉంటుంది. ఇక ప్రతి ఏటా ఆషాఢ మాసంలో బోనాలు జాతర ఘనంగా జరుగుతుంది. ఈ సందర్భంగా చుట్టపక్కల అనేక గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. మైసిగండి ప్రాంతం ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో ఉన్నందున ఇరు రాష్ట్రాల ప్రజలకు అమ్మవారు ఆరాధ్య దేవతగా విరాజిల్లుతోంది.

### ఉత్సవాలతో కళకళలాడే ఆలయాలు

ఇక్కడ వెలసి ఉన్న శివాలయం, రామాలయం, అన్నపూర్ణేశ్వరి ఆలయాలలో కూడా నిత్యపూజలతో పాటు విశేష పూజలు కూడా జరుగుతాయి. శివాలయంలో మహాశివరాత్రికి బ్రహ్మోత్సవాలు, రామాలయంలో శ్రీరామ నవమి, హనుమజ్జయంతి పండుగలు విశేషంగా జరుగుతాయి. అలాగే అన్నపూర్ణేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రులు వైభవంగా జరుగుతాయి. ఈ ఆషాఢ మాసంలో మనం అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందుదాం. సుఖ సంతోషాలతో వర్ధిల్లుదాం. ఓం శ్రీ మాత్రే నమః ముఖ్య గమనిక : పైన తెలిపిన వ్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

### గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

### దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

### కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

### గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

### దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

### గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

### పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

### ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రహానేపై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్యా రహానేపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో అజింక్యా రహానే అజాత శత్రువని కొనియాడాడు. రహానే సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడని కొనియాడాడు. అయినా రహానేకు భారత క్రికెట్‌లో అన్యాయమే జరిగిందని, రావాల్సిన గుర్తింపు రాలేదని పేర్కొన్నాడు. ఇటీవల అజింక్యా రహానే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ రహానే భావోద్వేగానికి గురయ్యాడు. రహానే రిటైర్మెంట్‌పై తాజాగా స్పందించిన గవాస్కర్.. రాహుల్ ద్రవిడ్ తరహాలోనే అతని సారథ్యానికి తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్‌గా అజింక్యా రహానేకు అద్భుతమైన రికార్డ్ ఉంది. అతను 6 టెస్ట్‌లకు కెప్టెన్సీ చేస్తే.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ భారత్ అద్భుతమైన విజయాలు సాధించింది. కానీ అతనికి దక్కాల్సిన గుర్తింపు రాలేదు. అలాగే రహానే నాయకత్వానికి కూడా గుర్తింపు లభించలేదు. అయితే భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనలను కొనియాడటం.. ఓడినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లను నిందించడం సాధారణమే. 2021 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్ట్‌లో టీమిండియా 36 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఆ తర్వాత కోచ్ రవిశాస్త్రితో కలిసి రహానే జట్టును మెరుగైన స్థితికి చేర్చాడు. ఆస్ట్రేలియాకు కంచుకోట లాంటి బ్రిస్బేన్ గబ్బా మైదానంలో భారత్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందిచి సిరీస్ అందించాడు. వాస్తవానికి గబ్బా టెస్ట్‌కు స్టార్ ఆటగాళ్లంతా గాయాలు, వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకుండా పోయారు. అయినా కుర్రాళ్లతో రహానే జట్టును అద్భుతంగా నడిపించి గొప్ప విజయాన్ని అందించాడు. రహానే నిస్వార్థమైన ఆటతీరుకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అతను సగర్వంగా ఆట నుంచి వైదొలిగాడు. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నాకు తెలిసి అరడజను కంటే తక్కువమందే ఉంటారు. వారిలో రహానే ఒకడు'అని గవాస్కర్ పేర్కొన్నాడు.



# కోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు



## • కోహ్లీపై రవిశాస్త్రి ప్రశంసల వర్షం

భారత క్రికెట్ దిగ్గజం క్రికెటర్‌పై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించారు. అలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మళ్లీ దొరకడం చాలా కష్టమని, అతను జట్టుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అతను భారత జట్టుకు ఇన్ని సంవత్సరాలు ఆడటం దేశ క్రికెట్‌కు దక్కిన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు అని అనుకుంటున్నారా? ఇంకెవరు కింగ్ విరాట్ కోహ్లీ.రవిశాస్త్రి మాట్లాడుతూ.. "ఇన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు లభించడం అదృష్టమని, అతని లేకపోవడం అతని గొప్పతనాన్ని మరింతగా చాటిచెబుతుందని తాను నమ్ముతున్నానని, అతనిలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మరెన్నడూ దొరకడని రవిశాస్త్రి అన్నారు." అని అన్నారు. అలాగే ఒక వ్యక్తి విలువ అతను ఉన్నప్పుడు కంటే, అతను లేకపోయిన తర్వాతే ఎక్కువగా అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. కోహ్లీ కూడా అలాంటి ఆటగాడేనని, అతను జట్టులో లేకపోవడం ద్వారా అతని గొప్పతనం ఎంతటిదో అభిమానులు, క్రికెట్ ప్రపంచం మరింతగా గుర్తిస్తాయని చెప్పారు.టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లలో కోహ్లీ సాధించిన పరుగులు, ఎన్నో చారిత్రాత్మక విజయాల్లో పోషించిన పాత్ర, భారత జట్టును ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్టుగా నిలబెట్టడంలో అతని కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని రవిశాస్త్రి కొనియాడారు. కోహ్లీ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు రవిశాస్త్రి భారత జట్టు హెడ్ కోచ్‌గా పనిచేశారు. ఈ ఇద్దరి కలయికలో భారత్ విదేశాల్లో చారిత్రాత్మక టెస్టు విజయాలు నమోదు చేయడంతో పాటు, ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. అందుకే కోహ్లీ సామర్థ్యం, నాయకత్వం గురించి రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రవిశాస్త్రి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా బెన్ స్టోక్స్

న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడి తన సత్తా చాటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన దర్హామ్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.

# ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..

## • టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ భావోద్వేగం!

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు. హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి. ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.'ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు.



టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తు న్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవా దాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.'అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

# సింధుకు తొమ్మిదో సీడ్



## సాత్విక్, చిరాగ్ జోడికి ఐదో సీడ్

## బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్స్

**న్యూఢిల్లీ:** భారత అగ్రశ్రేణి షట్లర్, జపాన్ ఓపెన్ విజేత పి.వి సింధుకు రానున్న బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో ఐదో సీడ్ లభించింది. 2022 ఆసియా గేమ్స్ చాంపియన్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడికి ఐదో సీడ్ దక్కింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్‌కు 14వ సీడ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టోలకు 15వ సీడ్ లభించింది. ఆగస్టు 17 నుంచి 23 వరకు న్యూఢిల్లీ వేదికగా ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్ జరుగనున్నాయి. ఆతిథ్య దేశంగా భారత్ నుంచి ప్రతి విభాగంలో ఇద్దరు పోటీపడనున్నారు. ఏప్రిల్ 28 ప్రపంచ ర్యాంకింగ్స్ ప్రకారం షట్లర్లు టోర్నమెంట్‌కు అర్హత సాధించగా.. జులై 28 వరల్డ్ ర్యాంకింగ్స్ ప్రకారం మంగళవారం సీడింగ్ కేటాయించారు. మహిళల, పురుషుల సింగిల్స్‌తో పాటు పురుషుల, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో కనీసం ఓ భారత షట్లర్‌కు సీడింగ్ లభించింది.ప్రపంచ చాంపియన్ షి యుకి (చైనా) పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా నిలువగా.. దక్షిణ కొరియా అగ్రషట్లర్ అన్‌సె యంగ్‌కు నం.1 సీడింగ్ కేటాయించారు. మహిళల సింగిల్స్‌లో ప్రపంచ చాంపియన్ అకానె యమగూచి (జపాన్) రెండో సీడ్‌గా బరిలోకి దిగనుండగా.. చైనా షట్లర్లు వాంగ్ జి యి, చెన్ యుఫెయ్‌లు వరుసగా 3, 4వ సీడింగ్ సాధించారు. ప్రపంచ చాంపియన్‌షిప్స్ డ్రా బుధవారం జరుగనుండగా.. ఈలోపు సీడింగ్ దక్కిన ఆటగాళ్లు ఎవరైనా పోటీ నుంచి తప్పుకుంటే సీడింగ్ ఆర్డర్ మారే అవకాశం ఉంది.




# శంకర్ కుమార్తె అదితి కొత్త చిత్రం 'వన్స్ మోర్'...

ప్రముఖ దర్శకుడు శంకర్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అదితి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'వన్స్ మోర్'. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అర్జున్ దాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. విఘ్నేశ్ శ్రీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ప్రకటనతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మిలియన్ డాలర్ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని పంచుకుంది. "పండగ రోజు ఇదే. నిరీక్షణకు తెరపడి ప్రేమ మొదలయ్యే చోటు. మా ప్రేమ క్యాలెండర్‌లో ఇష్టమైన తేదీ దొరికింది. 'వన్స్ మోర్' ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది" అని పోస్ట్ చేసింది. ఈ సినిమాకు పలు ఆకర్షణలు ఉన్నాయి. ముఖ్యంగా, మలయాళంలో 'హృదయం', తెలుగులో 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్ అందించి సంచలనం సృష్టించిన ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. అర్జున్ దాస్, అదితి శంకర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో మోడల్, నటి సోనా ఒలికల్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, నాష్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాజ్ కమల్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మిలియన్ డాలర్ స్టూడియోస్ పతాకంపై యువరాజ్ గణేశన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హరీశ్ దురైరాజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, విజయ్ ఎంపీ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

### అప్పుడు క్లాప్ అసిస్టెంట్.. ఇప్పుడు అదే హీరోకి ప్రొడ్యూసర్..

# నానిది అసలైన విజయం!




సినీ పరిశ్రమలో ఎవరి జాతకం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పలేం. ఒకప్పుడు క్లాప్ అసిస్టెంట్‌గా పనిచేసిన వ్యక్తి, రెండు దశాబ్దాల తర్వాత అదే హీరోతో సినిమా నిర్మించే స్థాయికి ఎదగడం నిజంగా ఓ అద్భుతం. అలాంటి స్ఫూర్తిదాయక ప్రయాణమే నేచురల్ స్టార్ నానిది. హీరో నితిన్ కథానాయకుడిగా, నాని సమర్పణలో 'అలియాస్ రుక్మిణీ' అనే కొత్త చిత్రం నిన్న హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 21 ఏళ్ల క్రితం, 2005లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నితిన్ హీరోగా నటించిన 'అల్లరి బుల్లోడు' సినిమాకు నాని క్లాప్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అప్పట్లో నితిన్‌పై చిత్రీకరించిన సన్నివేశాలకు క్లాప్ కొట్టిన నాని, ఇప్పుడు అదే నితిన్ సినిమాకు నిర్మాతగా మారి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టడం విశేషం. ఈ రెండు సందర్భాలకు సంబంధించిన ఫొటోలను పోలుస్తూ.. 'ఇదే కదా అసలైన సక్సెస్' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకుడు కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాని, లెజెండరీ డైరెక్టర్ బాపు వద్ద 'రాధా గోపాళం' సినిమాకు, ఆ తర్వాత రాఘవేంద్రరావు వద్ద డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా స్వయంకృషితో పైకొచ్చారు. అనుకోకుండా 'అష్టా చమ్మా' చిత్రంతో హీరోగా మారి, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, సినిమా సినిమాకు తన నటనను మెరుగుపరుచుకుంటూ ప్రేక్షకుల హృదయాల్లో పక్కింటి కుర్రాడిగా స్థానం సంపాదించారు. ఒకప్పుడు మినిమమ్ గ్యారెంటీ హీరోగా పేరు తెచ్చుకున్న నాని, ఇప్పుడు రూ.100 కోట్ల మార్కెట్ ఉన్న స్టార్‌గా ఎదిగారు. హీరోగానే కాకుండా నిర్మాతగానూ అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తున్నారు. ఒకప్పుడు క్లాప్ అసిస్టెంట్‌గా ఉన్న స్థాయి నుంచి, అదే హీరోతో సినిమా నిర్మించే స్థాయికి ఎదగడం ఆయన పట్టుదలకు, కష్టానికి నిదర్శనం. త్వరలో ఆయన మెగాస్టార్ చిరంజీవితోనూ ఓ సినిమా చేయనుండటం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుంది.

# విశ్రాంతి తీసుకుంటున్న తారక్..

### నాన్ స్టాప్ గా జరుగుతున్న 'డ్రాగన్' షూటింగ్



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ భుజానికి గాయమైన సంగతి తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స అందుతుండగా, మరో రెండు వారాల పాటు ఆయన షూటింగ్‌కు దూరంగానే ఉండే అవకాశం ఉందని సినీ వర్గాలు వెల్లడించాయి. హీరో అందుబాటులో లేనప్పటికీ ఆయన నటిస్తున్న 'డ్రాగన్' చిత్ర బృందం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ముందడుగు వేస్తోంది. సమయం వృథా కాకుండా నాన్-స్టాప్ షూటింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ లేని సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్ నీల్ చిత్రీకరిస్తున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఆయన పూర్తి కోలుకుని సెట్స్‌లో అడుగుపెట్టిన వెంటనే ఆయనకు సంబంధించిన కీలక ఘట్టాలను చిత్రీకరించేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా, ఈమధ్య కాలంలో టాలీవుడ్‌లో వరుసగా నటీనటులు గాయపడటం అభిమానులను కలవరపెడుతోంది. ఇటీవల సీనియర్ బాలకృష్ణ, రష్మిక మందన్న, రామ్ చరణ్ కూడా గాయపడిన సంగతి తెలిసిందే.



# నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు?

### : పుకార్లపై అనుపమ పరమేశ్వరన్ ఘాటు స్పందన

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న సందేశాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తమిళ నటుడు ధ్రువ్ విక్రమ్‌తో ప్రేమాయణం ముగిసిందని, ఆ బ్రేకప్ బాధలోనే ఆవేదనతో కూడిన పోస్టులు పెడుతోందంటూ నెట్టింట పుకార్లు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన అనుపమ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. "నా అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఏం పోస్ట్ చేయాలనేది పూర్తిగా నా వ్యక్తిగత హక్కు, నా సొంత నిర్ణయం. నా బాధను ఇతరుల ముందు ప్రదర్శించి సానుభూతి పొందాల్సిన అవసరం నాకు లేదు. ఒక సాధారణ మహిళగా జీవితంలో ఎదుర్కొనే మార్పుల గురించే నేను మాట్లాడాను. ఆ మార్పులను సమాజంతో ధైర్యంగా పంచుకోవడం నాకు గర్వంగా అనిపిస్తోంది. నా జీవితం, నా పర్సనల్ లైఫ్ గురించి బయట ఉన్న మీకేం తెలుసు? ఇది నా ఇన్‌స్టాగ్రామ్, నాకు నచ్చినవి నేను పోస్ట్ చేసుకుంటాను. నన్ను ప్రశ్నించడానికి మీరెవరు?" అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చింది. మరోవైపు రొటీన్ కథలకు భిన్నమైన ప్రాజెక్టులను ఎంచుకుంటున్న అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కల్యాణం' అనే చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు బద్రప్ప సారథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తరుణ్ భాస్కర్, నరేశ్, అఖిల్ ఉడ్డెమారి కీలక పాత్రలు పోషిస్తున్నారు. పర్సనల్ లైఫ్‌పై వచ్చిన వదంతులకు సూటిగా చెక్ పెట్టిన అనుపమ వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# జ్యోతిక నాపై నమ్మకం ఉంచింది..

### అందుకే ఆ సాహసం చేశా: సూర్య



స్టార్ హీరో సూర్య తన 'కరుప్పు' సినిమా విడుదల సమయంలో ఎదుర్కొన్న తీవ్ర ఆర్థిక కష్టాల గురించి తాజాగా వెల్లడించారు. సినిమా విడుదలకు చివరి నిమిషంలో అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చిందని, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అండగా నిలబడిందని ఆయన తెలిపారు.

ఆర్జే బాలాజీ దర్శకత్వంలో త్రిషతో కలిసి సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం 2026 మే 14న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా ఒకరోజు ఆలస్యమైంది. తమిళనాడులో పంపిణీకి సంబంధించిన లావాదేవీలు కొలిక్కి రాకపోవడంతో ఆ రోజు ఉదయం షోలు రద్దయ్యాయి. దీంతో సూర్య స్వయంగా రంగంలోకి దిగి, వ్యక్తిగతంగా భారీ మొత్తం చెల్లించడంతో పాటు అదనపు నిధులు సమకూర్చి మే 15న సినిమాను విడుదల చేశారు. అనేక అడ్డంకులను దాటుకుని విడుదలైన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలన విజయం నమోదు చేసింది.

ఈ నేపథ్యంలో 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఆనాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. "ఈ విషయంలో జ్యోతికకు థ్యాంక్స్ చెప్పాలి. అది చాలా పెద్ద ఆర్థిక భారం. చివరి నిమిషంలో నా మీద పడింది. నేను అదనపు రుణాలు తీసుకుంటున్నప్పుడు ఆమె నాపై నమ్మకం ఉంచింది. ఒకవేళ ఏదైనా తేడా వస్తే, కుటుంబంగా మేమంతా కష్టాలు పడాల్సి వచ్చేది. అయినా ఆమె నా నిర్ణయాన్ని నమ్మింది" అని సూర్య వివరించారు. అయితే, జ్యోతిక మాత్రం ఈ ప్రశంసను స్వీకరించలేదు. "ఈ క్రెడిట్ నేను తీసుకోను. ఇదంతా పూర్తిగా ఆయన కృషే. సినిమాను విజయవంతం చేయాలనే ఆయన ఔదార్యం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆమె బదులిచ్చారు. ఈ విజయం వెనుక దర్శకుడు ఆర్జే బాలాజీ, ఇతర ఫైనాన్షియర్ల కృషి కూడా ఉందని సూర్య పేర్కొన్నారు.

# ఫ్యామిలీ మెలోడీతో వచ్చిన రవితేజ..

### 'ఇరుముడి' నుంచి కొత్త పాట

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న కొత్త చిత్రం 'ఇరుముడి' నుంచి మేకర్స్ రెండో పాటను విడుదల చేశారు. 'యాలాలలో యాలాలలో' అంటూ సాగే ఈ మెలోడీ సింగిల్‌ను తాజాగా విడుదల చేశారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది.

ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ గాయకులు హేశం అబ్దుల్ వహాబ్, సాధిక కలిసి ఆలపించారు. తెలుగుతో పాటు తమిళంలో కూడా 'మనసు తన్నాలా' పేరుతో ఈ పాటను ఏకకాలంలో విడుదల చేశారు.

'ఇరుముడి' చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ఆగస్ట్ 21న ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com